www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 16 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 259 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI







మంచు విష్ణు, మనోజ్ మధ్య ం


## మరోసారి గొడవ..



2

## బీఆర్ఎస్ నేతలకు సవాల్

# చర్చకు సిద్ధమా



ఖమ్మం: (అక్షరంన్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని భట్టి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో రూ.7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారని భట్టి ఆరోపించారు. వారి హయాంలో చేసిన అప్పులపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ 2లో

## చిన్నారి శ్రీతేజ్ ఆరోగ్యంపై

# స్పందించిన అల్లు అర్జున్



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

సంధ్య థియేటర్ దగ్గర మాత్రం షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటో దిల్‌షుఖ్ నగర్ కు చెందిన రేవతి (39) మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ అపస్మారక స్థితికి వెళ్లాడు. కాగా, శ్రీతేజ్ ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఇక తాజాగా శ్రీ తేజ గురించి అల్లు అర్జున్ ట్విట్టర్ వేదిక స్పందించారు. "దురదృష్టకర సంఘటన తర్వాత నిరంతరం వైద్య సంరక్షణలో ఉన్న చిన్నారి శ్రీ తేజ్ గురించి నేను చాలా ఆందోళన చెందుతున్నాను. ప్రస్తుతం కొనసాగుతున్న చట్టపరమైన చర్యల కారణంగా, ఈ సమయంలో శ్రీతేజ్, అతని కుటుంబాన్ని సందర్శించవద్దని నాకు సూచించారు.నా ప్రార్థనలు వారితోనే ఉన్నాయి. వైద్యం, కుటుంబ అవసరాలను తీర్చడానికి నేను బాధ్యత వహించడానికి కట్టుబడి ఉన్నాను. శ్రీ తెజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. వీలైనంత త్వరగా శ్రీ తేజ్‌ని అతని కుటుంబంతో కలవాలని ఎదురుచూస్తున్నాను" అని రాసుకొచ్చారు.

# పడమటి ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు

## సమర్పించిన మంత్రి కొండా సురేఖ..

**మక్తల్:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు రథోత్సవం సందర్భంగా ఇవాళ సాయంత్రం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి మక్తల్ వచ్చిన మంత్రి కొండా సురేఖను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త ప్రాణేషాచార్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి స్వామివారికి పట్టు వస్త్రాలు మోసుకొని భాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను ఆలయ ధర్మకర్త స్థానిక ఎమ్మెల్యే మంత్రికి వివరించారు.పశ్చిమ ముఖంగా ఆంజనేయ స్వామిని ప్రతిష్టించినందునళ స్వామివారిని శ్రీ పడమటి ఆంజనేయ స్వామిగా పిలుస్తారని మంత్రికి వివరించారు . జాంబవంతులచే ప్రతిష్టించిన ఆలయం దేశంలోని ఇలాంటి ఆలయం లేకపోవడం ఎంతో విశిష్టమైనది అని వివరించారు .ఈ సందర్భంగా దేవాదాయకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్యాంసుందర్ చారి, సత్యనారాయణ, బికెఆర్



# జనజీవన స్రవంతిలోకి రండి

## - మావోయిస్టు లకు హోం మంత్రి పిలుపు

2

# మెగా ఇంటికి 'అల్లుడు గారు ' వచ్చారు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అనూహ్య నిర్ణయాలను తీసుకుంటోన్నారు. జైలు నుంచి విడుదలైన తరువాత ఆయన ఆలోచన ధోరణి పూర్తిగా మారిపోయినట్టే కనిపిస్తోంది.అందరితోనూ కలుపుగోలుగా వ్యవహరించే దిశగా అడుగులు వేస్తోన్నారు. ఈ క్రమంలో మెగా కుటుంబంతో ఉన్న బాంధవ్యాలను పునరుద్ధరించుకుంటోన్నారు.ఈ క్రమంలో– ఆ మధ్యాహ్నం మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వెళ్లారు అల్లు అర్జున్. కారును సొంతంగా డ్రైవ్ చేసుకుంటూ మేనమామ ఇంటికి వెళ్లారు. భార్య స్నేహారెడ్డితో మెగా కాంపౌండ్‌లో గ్రాండ్‌గా అడుగు పెట్టారు. చాలాకాలం తరువాత ఇంటికి వచ్చిన తన మేనల్లుడిని చిరంజీవి, ఆయన భార్య సురేఖ సాదరంగా ఆహ్వానించారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.ఆ సమయంలో అల్లు అర్జున్ భావోద్వేగానికి గురయ్యారు. చిరంజీవి దంపతులకు నమస్కరించారు.ఎట్టకేలకు అల్లు అర్జున్.. మెగాస్టార్ ఇంటి గడప తొక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మెగా కాంపౌండ్‌తో విభేదాలు తలెత్తిన నేపథ్యంలో చాలాకాలం పాటు ఆయన చిరంజీవి కుటుంబానికి దూరంగా ఉంటూ వచ్చిన విషయం తెలిసిందే.నాగబాబు ఇంటికి కూడా ఇప్పుడు తాజాగా నాగబాబు ఇంటికి వెళ్లారు అల్లు అర్జున్. కొద్దిసేపటి కిందటే ఆయనను కలుసుకున్నారు. అల్లు అర్జున్ దంపతులకు ఎదురొచ్చి మరీ స్వాగతం 2లో



# ఫెస్టివల్ స్పెషల్ రైళ్లు!



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ప్రతి ఏటా క్రిస్మస్ పండుగ వచ్చిందంటే చాలు అనేక మంది ప్రత్యేక ప్రాంతాలకు వెళ్తుంటారు. ఇదే క్రమంలో ఈసారి కూడా దేశంలో ప్రసిద్ధి గాంచిన విల్లుపురం, బ్రహ్మపూర్ ప్రాంతాలు సిద్ధమయ్యాయి. అయితే ఈ ప్రాంతాల ప్రత్యేకత ఏంటి, ఇక్కడికి ఎలా వెళ్లాలనేది ఇక్కడ తెలుసుకుందాం. క్రిస్మస్ సందర్భంగా అనేక మంది ప్రజలు విల్లుపురం, బ్రహ్మపూర్‌లను సందర్శిస్తారు. ఈ ప్రదేశాలు వారసత్వం, సంప్రదాయాలలో విభిన్నమైనప్పటికీ, వేడుకల విషయంలో ప్రసిద్ధ కేంద్రాలుగా నిలిచాయి.ప్రతి ఏటా కూడా..తమిళనాడులో ఉన్న విల్లుపురానికి గొప్ప చరిత్ర ఉంది. క్రిస్మస్ సందర్భంగా ఈ ప్రాంతం చాలా మంది సందర్శకులను ఆకర్షిస్తుంది. విల్లుపురంలో బలమైన క్రైస్తవ ఉనికి ఉంది. స్థానిక చర్చిలలో ప్రతి ఏటా కరోల్ గానంతో సహా ప్రత్యేక సేవలను నిర్వహిస్తారు. ఇవి నగరాన్ని సందర్శించే క్రైస్తవులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. సామూహిక ప్రార్థనలు, పండుగ భోజనాలు అనేక చోట్ల నిర్వహిస్తారు. దీంతోపాటు ఇతర మతాల ప్రజలను కూడా ఆకర్షిస్తున్న మెల్లం హిల్ టెంపుల్ వంటి అనేక మతపరమైన ప్రదేశాలు ఈ ప్రాంతంలో నెలకొన్నాయి.మతపరమైన వేడుకలు..ఒడిశాలోని బ్రహ్మపూర్‌లో కూడా క్రిస్మస్ వేడుకలు సమాజంలోని మతపరమైన సంప్రదాయాలలో లోతుగా పాతుకుపోయాయి. బ్రహ్మపూర్‌లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు ఉన్నారు. ఇక్కడ క్రిస్మస్ సందర్భంగా ఉత్సవ చర్చి సేవలు, ఊరేగింపు వంటి ప్రత్యేక కార్యక్రమాలు 2లో

# క్రిస్మస్ సందర్భంగా ఈ ప్రాంతాలకు సికింద్రాబాద్ నుంచి స్పెషల్ రైళ్లు

మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తారు. ఇళ్లు, చర్చిలను క్రిస్మస్ దీపాలతో అలంకరించి స్వాగతించే వాతావరణాన్ని సృష్టించుకుంటారు. ఇక్కడ క్రిస్మస్ వేడుకలను కుటుంబం, స్నేహితులతో కలిసి అర్ధరాత్రి వరకు పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ వేడుకలకు చూసేందుకు ఒడిశాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివస్తారు. ఈ సేవలు కేవలం మతపరమైన ఆచారాల గురించి మాత్రమే కాకుండా, సమాజం కలిసి ఉండాలని, బంధాలను బలోపేతం చేసుకోవాలని నిర్వహించే కార్యక్రమాలు అని చెబుతుంటారు.

# మంచు విష్ణు, మనోజ్ మధ్య మరోసారి గొడవ..

## మళ్లీ అక్కడికి వెళ్లనున్న మనోజ్..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

జల్‌పల్లి నివాసంలో మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య మరోసారి వివాదం చెలరేగినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రి తాను లేని సమయంలో తన తల్లి పుట్టిన రోజు వేడుకల పేరుతో ఇంట్లోకి విష్ణు ప్రవేశించాడని మనోజ్ తెలిపారు. తన తల్లి జన్మదినం సందర్భంగా తాను పార్టీ ఏర్పాటు చేశానని, అది ఇష్టం లేని విష్ణు.. విద్యుత్ సరఫరా కోసం బయట నుంచి తెప్పించిన జనరేటర్లలో పంచదార కలిపిన డీజిల్ పోయించాడని మనోజ్ ఆరోపించారు. దాని వల్ల విద్యుత్ సరఫరాలో భయంకరమైన హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయని చెప్పారు. ఆ సమయంలో ఇంట్లో తన తల్లి, తొమ్మిది నెలల పాప, బంధువులు ఉన్నారని, వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారని మనోజ్ తెలిపారు. తన కుటుంబాన్ని హత్య చేసేందుకు విష్ణు కుట్ర పన్నారని మనోజ్ సంచలన ఆరోపణలు చేశారు. తాను, తన భార్య ఇంట్లో లేని సమయంలో ఇదంతా జరిగినట్లు చెప్పుకొచ్చారు. విష్ణుతోపాటు ఆయన అనుచరులు కలిసి కుట్ర చేశారని అన్నారు. ఘటనపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు మనోజ్. వివాదంపై సోమవారం ఉదయం మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు మనోజ్ తెలిపారు.

# మెగా ఇంటికి 'అల్లుడు గారు ' వచ్చారు

మొదటిపేజీ తరువాయి

పలికారు నాగబాబు, ఆయన భార్య పద్మజ. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పుష్ప 2-ది రూల్ సూపర్ హిట్ అయినందుకు అభినందించారు. రికార్డు స్థాయిలో ఆరు రోజుల్లోనే 1,000 కోట్ల రూపాయలకు పైగా కలెక్షన్లను వసూలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నాగబాబు ప్రస్తావించినట్లు చెబుతున్నారు. అదే సమయంలో- ఏపీ మంత్రివర్గంలో బెర్త్ కన్‌ఫర్మ్ అయినందుకు నాగబాబును కూడా అల్లు అర్జున్ శుభాకాంక్షలు చెప్పారని తెలుస్తోంది. కంగ్రాచ్యులేషన్స్ మామయ్యా అంటూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారని సమాచారం.

# బీఆర్ఎస్ నేతలకు సవాల్,

## చర్చకు సిద్ధమా: భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. పదేళ్లు దోచుకున్నారు..గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి ఇప్పటివరకూ రూ.66,722 కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మీరూ అప్పులు చేస్తున్నామని బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని అంటున్నారు, వాళ్లు దోచుకోటానికి అప్పులు చేస్తే తాము ప్రజల కష్టాలు తీర్చేందుకు అప్పులు చేస్తున్నామని ఆయన చెప్పారు. పదేళ్లపాటు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు తమ ప్రభుత్వంపై నేడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లను పట్టించుకోలేదు కాబట్టే నేడు అవి దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని భట్టి మండిపడ్డారు. అది కాకుండా రూ.30 వేల కోట్లు..రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని డిప్యూటీ సీఎం చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రైతులు ధాన్యం పండించారని వాటిని కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు కడుతూనే మరో పక్క రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రైతు బీమా పదేళ్లపాటు కుట్టకుండా వదిలేశారని, తాము ప్రతి ఒక్క రైతుకూ బీమా కట్టినట్లు చెప్పుకొచ్చారు.

రైతు రుణమాఫీ కాకుండా రూ.30 వేల కోట్లు ఇప్పటికి వరకూ ఖర్చు చేసినట్లు భట్టి వెల్లడించారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేదు..!రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రతి నెలా రూ.11,270 కోట్ల బిల్లులు కడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారని, నిబద్ధత కమిట్మెంట్‌తో తాము పని చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. డిసెంబర్ 28న భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు అందజేయబోతున్నట్లు భట్టి వెల్లడించారు. వారిలా గాలి మాటలు మాట్లాడి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తాము మాట్లాడమని అన్నారు. వారు తమ సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాసినంత మాత్రానా ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల కింద ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇవ్వబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

# జనజీవన స్రవంతిలోకి రండి

## - మావోయిస్టు లకు హోం మంత్రి పిలుపు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

బస్తర్ – అడవుల్లో ఉన్న మావోయిస్టులు ఆయుధాలను వదిలేసి.. లొంగిపోవాలని కేంద్రమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పుర్‌లో జరిగిన బస్తర్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న అమిత్ షా.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగానే లొంగిపోవాలనుకునే మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం స్వాగతిస్తుందని చెప్పారు. ఆయుధాలు వీడండి. "లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరండి.. మీ పునరావాసం బాధ్యత మాది" అని అమిత్ షా సూచించారు. అయితే అలా కాకుండా ఎప్పటిలాగే ఉంటామని.. ఈ విజ్ఞప్తిని తిరస్కరిస్తే మాత్రం.. భద్రతా బలగాలతో కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగానే బస్తర్ జిల్లా పరిధిలో నిత్యం జరిగే మావోయిస్ట్ కార్యకలాపాల గురించి ప్రస్తావించిన అమిత్ షా.. తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బస్తర్ జిల్లాలో నక్సలిజం పూర్తిగా అంతం అయిపోతే..

ఇక్కడి ప్రకృతి అందాలను వీక్షించేందుకు కాశ్మీర్ కన్నా ఎక్కువ మంది పర్యాటకులు వస్తారని తెలిపారు. ఈ క్రమంలోనే 2026 మార్చి నాటికి భారత్‌ను మావోయిస్ట్ రహిత దేశంగా మారుస్తామని అమిత్ షా తేల్చి చెప్పారు. ఇక అదే సమయంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులపై అమిత్ షా కొనియాడారు. 2026 మార్చి 31వ తేదీ నాటికి నక్సల్ రహిత దేశంగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఛత్తీస్‌గఢ్ పోలీసులు కట్టుబడి ఉన్నారని ప్రశంసించారు. గతంలో ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మావోయిస్ట్‌లపై వేగంగా, కఠినంగా చర్యలు తీసుకోవడంలో తీవ్రంగా విఫలం అయిందని విమర్శించారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే నక్సల్స్‌పై చర్యలను వేగవంతం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలోనే 287 మంది మావోయిస్ట్‌లను భద్రతా బలగాలు మట్టుబెట్టగా.. దాదాపు వెయ్యిమందిని అరెస్ట్ చేసినట్లు గణాంకాలు వివరించారు. ఇక మరో 836 మంది నక్సల్స్ లొంగిపోయారని అమిత్ షా చెప్పారు.

# అస్వస్థతకు గురైన ఉస్తాద్ జాకీర్ హుస్సేన్..!

## గుండె సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చేరిన తబలా వాద్యకారుడు



ప్రముఖ తబలా వాద్యకారుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయన శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలోని ఐసీయూలో చేరారు. ఈ విషయాన్ని ఆయన స్నేహితుడు, ఫ్లూట్ ప్లేయర్ రాకేశ్ చౌరాసియా వెల్లడించారు. ఆయన గుండె సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చేరారని.. ఐసీయూలో చేర్చినట్లు పేర్కొన్నారు. గత కొద్దిరోజులుగా ఆయన హైబీపీతో బాధపడుతున్నారని రాకేశ్ చౌరాసియా పేర్కొన్నారు. ఆరోగ్యం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తున్నది. ఈ క్రమంలో ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ తండ్రి అల్లా రఖా సైతం ప్రముఖ తబలా వాయిద్యాకారుడే. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ 1951లో మహారాష్ట్ర రాజధాని ముంబయిలో జన్మించారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రపంచంలోని గొప్ప తబలా వాద్యకారుల్లో ఒకరు. జాకీర్ హుస్సేన్ చిన్నతనం నుంచే తలబా వాయించడం మొదలుపెట్టారు. ఏడేళ్ల వయసులోనే తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అలాగే, 1990లో భారత ప్రభుత్వ నుంచి సంగీత నాటక అకాడమీ అవార్డు, సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్, 2018లో రత్న సదస్యను అందుకున్నారు. హుస్సేన్ మిక్కీ హార్ట్, గియోవన్నీ హిడాల్గోతో కలిసి గ్లోబల్ డ్రమ్ ప్రాజెక్ట్ కోసం ప్రపంచ సంగీత ఆల్బమ్ విభాగంలో గ్రామీ అవార్డును గెలుచుకున్నారు. గెలుచుకున్నారు. హుస్సేన్ నాలుగు విజయాలతో ఏడు గ్రామీ అవార్డు ప్రతిపాదనల వరకు వెళ్లగా.. ఫిబ్రవరి 2024లో మూడు గ్రామీలను కూడా స్వీకరించారు. భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ (1988), పద్మభూషణ్ (2002), పద్మవిభూషణ్ (2023)లతో సత్కరించింది. 1999లో యూఎస్ నేషనల్ ఎండోమెంట్ ఫర్ ది ఆర్ట్స్ ద్వారా నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్‌తో సత్కరించారు. ఆ తర్వాత ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ భారతీయ శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ రాయబారిగా గుర్తింపు పొందారు. తబలా వాద్యకారుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆయనను వైట్‌హౌస్‌కు ఆహ్వానం అందుకున్నారు. తొలిసారిగా వైట్‌హౌస్‌లోకి వెళ్లేందుకు ఆహ్వానం అందుకున్న తొలి భారతీయ సంగీతకారుడు. ఆయన 1980వ దశకంలో పలు చిత్రాలకు సైతం పని చేశారు.

# అప్పుడు ప్రణబ్ ని ప్రధానిని చేసి ఉంటే.. మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు..!



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్.. సొంత పార్టీ నాయకత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మలి విడత యూపీఏ ప్రభుత్వంలో ప్రణబ్ ముఖర్జీని ప్రధానిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను రాష్ట్రపతిని చేయాల్సిందని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రణబ్ ముఖర్జీని ప్రధానిని చేసి, మన్మోహన్ సింగ్ ను రాష్ట్రపతిని చేసి ఉంటే 2014లో అవమానకర రీతిలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయ్యేది కాదని వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితం, జాతీయ పరిణామాలపై కొత్తగా పుస్తకం రాసిన మణిశంకర్ అయ్యర్.. సంచలన విషయాలు పేర్కొన్నారు. 2013లో దేశంలో సుపరిపాలన లేనందు వల్లే 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమితోపాటు కేవలం 44 సీట్లకు పరిమితమైందన్నారు.

'2012లో రెండు విషాదకర ఘటనలు జరిగాయి. సోనియాగాంధీ అనారోగ్యానికి గురి కావడం ఒకటి. డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఆరు బైపాస్ సర్జరీలు జరిగాయి. ప్రభుత్వ సారథి, పార్టీ సారథి లేకపోవడంతో మేమంతా చేష్టలుడిగి ఉన్నాం' అని మణిశంకర్ అయ్యర్ పేర్కొన్నారు. అప్పట్లో పూర్తి శక్తి సామర్థ్యాలు గల నేత ప్రణబ్ ముఖర్జీ అని వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధికి భారీ భాగస్వామ్యం అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను రాష్ట్రపతిని చేసి గౌరవించాల్సిందన్నారు. ప్రణబ్ ముఖర్జీ ప్రధాని అయి ఉంటే 2014 ఎన్నికల్లో ఓటమి పాలైనా కాంగ్రెస్ పార్టీ బలం 144 స్థానాలకు తగ్గేదన్నారు. 2013లో 2జీ కుంభకోణం కేసులో డీఎంకే నేతలు ఏ రాజా, కే కనిమొళి అరెస్టయి జైల్లో ఉన్నారని గుర్తు చేశారు.

# మంచు కుటుంబంలో మరో వివాదం..

## మనోజ్‌ను మళ్లీ టార్గెట్ చేసిన విష్ణు



మంచు ఫ్యామిలీలో వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. జల్‌పల్లిలో మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి.. మంచు మనోజ్ గేట్ బద్దలుకొట్టిన ఘటన మరవకముందే తాజాగా మరో వివాదం చోటుచేసుకుంది. ఇంట్లో కరెంట్ ఆపేసి తనను చంపాలని చూస్తున్నారని పహాడీషరీఫ్ పీఎస్‌లో మరోసారి ఫిర్యాదు చేయనున్నాడు మంచు మనోజ్ కుమార్. మోహన్ బాబు భార్య.. మంచు మనోజ్ తల్లి నిర్మల దేవి బర్త్‌డే పార్టీ శనివారం రాత్రి జరుగుతుండగా.. మంచు విష్ణుకి చెందిన మనుషులు జనరేటర్‌లో పంచదార పోశారంటూ ఆరోపించారు. దీంతో తన ఇంట్లో విద్యుత్ సరఫరా ఆగిపోయిందని.. చీకట్లో ఉన్న మమ్మల్ని అటాక్ చేయాలనే ఇలా చేశారంటూ మనోజ్ వెల్లడించారు.

# వుమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో జాక్‌పాట్ కొట్టిన సిమ్రాన్..!



16 ఏళ్ల తమిళనాడు వికెట్ కీపర్‌పై కాసుల వర్షం..

వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కోసం బెంగళూరు వేదికగా ఆదివారం మినీ వేలం నిర్వహించారు. ఐదు జట్లు ఈ వేలంలో పాల్గొని 19 మందిని కొనుగోలు చేశాయి. ఇందు కోసం ఫ్రాంచైజీలు రూ.9.05కోట్లను వెచ్చించాయి. నలుగురు క్రికెటర్లపై ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించాయి. ఈ వేలంలో భారత అన్‌క్యాప్డ్ బ్యాట్‌వుమెన్ సిమ్రాన్ షేక్ జాక్‌పాట్ కొట్టింది. వేలంలో సిమ్రాన్ బేస్‌పై గుజరాత్ జట్టు కోట్లు కుమ్మరించింది. రూ.1.90కోట్లకు గుజరాత్ జెయింట్స్ జట్టు కొనుగోలు చేసింది. రూ.10 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన సిమ్రాన్ బేస్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్ పోటీపడ్డాయి. ఇక భారత్‌కు చెందిన 16 సంవత్సరాల జీ కమిలిని సైతం రికార్డు ధర దక్కింది. రూ.10లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన కమలినికి రూ.1.60కోట్లకు ముంబయి ఇండియన్స్ దక్కించుకుంది. కమలిని తమిళనాడు జట్టు కీపర్.

యువ క్రీడాకారిణి కోసం ఢిల్లీ సైతం వేలంలో పోటీపడగా.. ధర భారీగా పెరిగింది. అక్టోబర్‌లో జరిగిన అండర్-19 మహిళల టీ20 ట్రోఫీలో కమలిని అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నది. ఎనిమిది మ్యాచుల్లో 311 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. అదే సమయంలోనూ పార్ట్ టైమ్ స్పిన్నర్‌గాను సత్తాచాటగా.. వేలంలో ధర భారీగా పలికింది. ఇక వెస్టిండిస్ ఆల్‌రౌండ్ డియాండ్రా డాటిన్‌ను రూ. 1.75 కోట్లకు గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. రూ.50లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ఆల్‌రౌండర్ కోసం గుజరాత్, యూపీ పోటీపడగా.. చివరకు గుజరాత్ భారీ ధరకు తీసుకున్నది. అలాగే, భారత స్టార్ స్పిన్నర్ పూనమ్ యాదవ్ అమ్ముడవలేదు. రూ.30 లక్షల బేస్‌ప్రైజ్‌తో వేలంలో ఎంట్రీ ఇవ్వగా.. ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అలాగే, ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్, టీమిండియా క్రీడాకారిణి, స్నేహ రాణాను సైతం ఫ్రాంచైజీలు తీసుకునేందుకు ఇష్టపడలేదు.

వేలంలో అమ్ముడయిన మహిళా క్రికెటర్లు..

సిమ్రాన్ షేక్ : రూ.1.90కోట్లు, గుజరాత్ జెయింట్స్
డియాండ్రా డాటిన్ : రూ.1.70కోట్లు, గుజరాత్
జీ కమలిని : రూ.1.60 కోట్లు, ముంబయి ఇండియన్స్
ప్రేమ రావత్ : రూ.1.20కోట్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
ఎన్ చరణి : రూ.55 లక్షలు, ఢిల్లీ క్యాపిటల్స్
అలన్నా కింగ్, రూ.30లక్షలు, యూపీ వారియర్స్
నదీన్ డీ క్లర్క్ : రూ.30 లక్షలు, ముంబయి ఇండియన్స్
డేనియల్ గిబ్సన్ : రూ.30లక్షలు, గుజరాత్ జెయింట్స్
అక్షితా మహేశ్వరి : రూ..20లక్షలు, ముంబయి ఇండియన్స్
నందిని కశ్యప్ : రూ.10 లక్షలు, ఢిల్లీ క్యాపిటల్స్
ఆరుషి గోయెల్ : రూ.10 లక్షలు, యూపీ వారియర్స్
క్రాంతిగౌర్ : రూ.10లక్షలు, యూపీ వారియర్స్
జోషిత : రూ.10 లక్షలు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు
సంస్కృతి గుప్తా : రూ.10 లక్షలు, ముంబయి ఇండియన్స్
సారా బ్రైస్ : రూ.10 లక్షలు, ఢిల్లీ క్యాపిటల్స్
ప్రకాశిక నాయక్, రూ.10లక్షలు, గుజరాత్ జెయింట్స్
రాఘవి బీస్ట్, రూ.10లక్షలు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు
జాగర్వి పవార్ : రూ.10లక్షలు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
నిక్కీ ప్రసాద్, రూ.10లక్షలు, ఢిల్లీ క్యాపిటల్స్

# సంపాదకీయం

## నాడు, నేడు, రేపు!

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయింది. ఉద్యోగుల విషయంలో వారి పనితీరును మదింపు చేసేందుకు ఆరు నెలల కాలాన్ని ప్రొబేషనరీ పిరియడ్‌గా పరిగణిస్తారు. పనితీరు సంతృప్తికరంగా ఉంటేనే సర్వీసు క్రమబద్ధీకరిస్తారు. నాయకులకు ఈ సూత్రం వర్తించదు. ఎందుకంటే వారు ఎప్పటికప్పుడు ప్రజల మనసు గెలుచుకుంటూనే ఉండాలి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరు నెలల పనితీరును సమీక్షించుకుందాం! గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనితీరు, వ్యవహార శైలి పట్ల విరక్తి చెందిన ప్రజలు కూటమికి భారీ మెజారిటీ కట్టబెట్టారు. ప్రతిపక్ష నాయకుడి హోదా పొందడానికి అవసరమైన సంఖ్యా బలాన్ని కూడా ప్రజలు జగన్‌కు ఇవ్వలేదు. అయినప్పటికీ జగన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడు కాకుండా పోరు. ఈ కారణంగా ముఖ్యమంత్రితో పాటు ప్రతిపక్ష నాయకుడి పాత్రను కూడా సమీక్షించుకోవడం సముచితంగా ఉంటుంది. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా ఇస్తే తప్ప శాసనసభ సమావేశాలకు హాజరు కాబోనని ప్రకటించిన జగన్‌రెడ్డి శాసనసభను బహిష్కరిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోయినవారు ఓటమికి కారణాలను సమీక్షించుకొని ప్రజాభిమానాన్ని తిరిగి చూరగొనడానికి ప్రయత్నించడం %–% మెజారిటీ సాధించినవాళ్లు తమ పని తీరుతో ప్రజల మనసు మళ్లీ గెలుచుకొనే ప్రయత్నం చేయడం సహజం. ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన జగన్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకొనే బదులు ఆత్మవంచనకు పాల్పడుతున్నారు. తన అతి మంచితనం, అతి నిజాయితీ వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని ఆయన ఆత్మవంచన చేసుకుంటున్నారు.

మచ్చుకైనా తనలో కనిపించని సుగుణాలను ఆపాదించుకొనే ప్రయత్నం చేయడం విడ్డూరంగా కూడా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి నెల రోజులు గడవక ముందే ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొందని జగన్ తనను తాను వంచించుకొనే ప్రయత్నాలు మొదలెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఆరు నెలల పాలన పూర్తయిన సందర్భంగా జగన్‌రెడ్డికి చెందిన రోత పత్రికలో ఒక కథనాన్ని వండి వార్చారు. ఈ కథనం ప్రకారం... "ఈ ఆరు నెలల్లో హత్యలు, దాడులతో రాష్ట్రం అల్లకల్లోలమైంది. ఆగని హత్యాచారాలతో మహిళా లోకం భీతిల్లుతోంది. అధికార వ్యవస్థపై ప్రభుత్వం కక్ష గట్టడంతో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రెడ్ బుక్ బాధితులయ్యారు. ఏడు వేలకు పైగా ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. శాంతి భద్రతలు మృగ్యం అవడంతో సామాన్యుల జీవితం ఛిద్రమైంది" అని చెప్పుకొచ్చారు. నిజానికి ఈ దారుణాలన్నీ జగన్ పాలనలోనే జరిగాయన్నది నిర్వివాదాంశం. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేకుండా పోయిందని అప్పుడు హైకోర్టు పలుమార్లు వ్యాఖ్యానించింది. రాజ్యాంగ హక్కులను కాలరాశారు. కొంత మంది పోలీసు అధికారులను కిరాయి సైనికులుగా మార్చుకొని జగన్‌రెడ్డిని ఎదిరించిన వారిపై కేసులు పెట్టి వేధించారు. ఎంపీ రఘురామకృష్ణ రాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను చెరబట్టారు. నిస్సహాయ స్థితిలోకి నెట్టివేయబడిన ప్రజలు ఈ అరాచకాలను ఎన్నికల వరకు మౌనంగా భరించి ఎన్నికల్లో మాడు పగిలేలా తీర్పు ఇచ్చారు. ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండకూడదో నిరూపించిన జగన్‌రెడ్డికి ఇప్పుడు చంద్రబాబు పాలనలో, తన హయాంలో జరిగిన అక్రమాలు, అరాచకాలు అన్నీ జరుగుతున్నట్టుగా కనిపిస్తున్నాయట! అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే ప్రజా ఉద్యమాలకు పిలుపు ఇచ్చారు. శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద రైతు ధర్నాలకు పిలుపు ఇచ్చారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో జగన్‌రెడ్డి ఊహించుకుంటున్నంత వ్యతిరేకత లేనందున రైతు ధర్నాలు పేలవంగా జరిగాయి. వైసీపీ నాయకులు సైతం అప్పుడే ఉద్యమాలు ఏమిటి? అని విసుక్కున్నారు. కొంత మంది మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వదిలి వెళ్లిపోతున్నారు. నిజంగానే చంద్రబాబు పాలనపై ప్రజలు విసుగు చెందుతున్నారనే అనుకున్నా జగన్‌రెడ్డి ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలంటే మరో నాలుగున్నరేళ్లు ఆగాల్సిందే. ఎందుకంటే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను ఐదేళ్లు భరించారు కదా!

ఇదీ వైరుధ్యం... విచిత్రమేమిటంటే, చంద్రబాబు పాలన అరాచకంగా ఉందని జగన్‌రెడ్డి భావిస్తూ ఉండగా, చంద్రబాబు మెతక వైఖరి వీడాలని తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు భావిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కొంత మంది వైసీపీ నాయకులు తాము ఇంకా అధికారంలోనే ఉన్నామన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మరికొంత మంది తెలుగుదేశం పార్టీకి దగ్గరై తమ అరాచకాలను కొనసాగిస్తున్నారు. తెలుగు తమ్ముళ్ల ఆగ్రహానికి ఇది కూడా ఒక కారణం. 'చంద్రబాబు నాయుడు బతికుంటే 2029 తర్వాత మేము అధికారంలోకి వచ్చి ఆయనను జైల్లో పెడతాం' అని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా నోరు పారేసుకున్నారు. మనిషి లక్షణాలు ఉన్నవారు ఎవరూ... 'బతికుంటే' అన్న మాట వాడరు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారిని కూడా జీవించాలని కోరుకుంటాం. చంద్రబాబును వృద్ధుడిగా పరిగణిస్తున్న విజయసాయిరెడ్డి కౌమార దశలో ఏమీ లేరే? ఆయనకు కూడా 68 ఏళ్లు వస్తున్నాయి. చంద్రబాబుకు, ఆయనకూ మధ్య వయసు తేడా ఆరేళ్లు మాత్రమే. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను ఎవరైనా 'బతికివుంటే' అని అనివుంటే అరెస్టు చేసి లాకప్‌లో చావగొట్టి ఉండేవారు. 'బోసడీకే' అన్న పదం వాడినందుకే కదా తెలుగుదేశం నాయకుడు పట్టాభిని అరెస్టు చేయించి పోలీసులతో దొంగ దెబ్బలు కొట్టించారు. ఆయన ఇంటిపై దాడి చేయించారు. చంద్రబాబును బతికివుంటే అని అంటున్న విజయసాయిరెడ్డి స్వేచ్ఛగానే తిరుగుతున్నారు కదా? ఆయనపై ఎవరూ దాడి చేయలేదే? హత్యకు కుట్ర చేస్తున్నారని కేసులు కట్టలేదే? ఈ తేడా చాలు%–% జగన్ హయాంలో జరిగిన అరాచకాలు, అక్రమాలు చంద్రబాబు పాలనలో జరగడం లేదని చెప్పడానికి! తాను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటేనే ప్రజలకు మంచి జరుగుతుందని అనుకోవడం జగన్‌రెడ్డి ఇష్టం. అదే నిజమైతే 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన తనను ప్రజలు 11 సీట్లకే ఎందుకు పరిమితం చేశారో ఆత్మపరిశీలన చేసుకోవాలి కదా? ఆత్మస్తుతి, పరనింద ఎన్నికల్లో ఓట్లు తెచ్చిపెట్టవు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో నమోదైన కేసులు, జగన్‌రెడ్డి హయాంలో జరిగిన అరాచకాల్లో కొన్నింటికి సంబంధించినవి మాత్రమే. నాడు జరిగిన అక్రమాలు బయటపడుతున్న కొద్దీ ప్రజలకు మైండ్ బ్లాంక్ అవుతోంది. జగన్ అండ్ కో వెనకేసుకు వస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఆయనకు కిరాయి సైనికులుగా పనిచేసిన వారే. అందుకే తట్టుకోలేకపోతున్నారు. నిజానికి చంద్రబాబు ఇప్పటికీ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగానే విజయసాయిరెడ్డి వంటివారు నోరు పారేసుకోగలుగుతున్నారు.

అక్కడే ఎందుకో... సెకీని అడ్డుపెట్టుకొని అదానీతో కుదుర్చుకున్న సౌర విద్యుత్ కుంభకోణంలో రూ.1750 కోట్లు ముడుపుల రూపంలో చేతులు మారాయని అమెరికాలోని దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం జగన్‌పై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నది. ఇందుకు రాజకీయ కారణాలు ఉండవచ్చునుగానీ ప్రజలు మాత్రం ఈ తాత్సారాన్ని హర్షించడం లేదు. ముఖ్యమంత్రి అనుసరిస్తున్న ఈ సాచివేత ధోరణి వల్ల జగన్ అండ్ కో రెచ్చిపోతున్నారు. దొంగతనం చేసినవాడే దొంగా దొంగా అని అరచినట్టుగా సౌర విద్యుత్ కుంభకోణంపై జగన్‌రెడ్డి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబే తప్పు చేసినట్టుగా జగన్ అండ్ కో మాట్లాడుతున్నారు. చంద్రబాబు స్థానంలో జగన్‌రెడ్డి ఉండివుంటే ఈ వ్యవహారంలో చంద్రబాబును అరెస్టు చేయించకుండా ఉండేవారా? సౌర విద్యుత్ వ్యవహారంలో ఢిల్లీ హైకోర్టులో ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికలపై పరువు నష్టం దావా వేసిన జగన్‌రెడ్డి ఒక గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నారు. కేసు పూర్వాపరాలను తెలుసుకోకుండానే, అవతలి పక్షం అభిప్రాయం తెలుసుకోకుండానే న్యాయస్థానాలు ఇలాంటి గ్యాగ్ ఆర్డర్లు ఎలా ఇస్తాయో తెలియదు! అంతకు ముందు విజయసాయిరెడ్డి కూడా ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసి ఉపశమనం పొందారు. వీరందరూ ఢిల్లీ హైకోర్టునే ఎందుకు ఎంచుకుంటున్నారో తెలియదు. నేరం జరిగినట్టు ఆరోపణలు వచ్చిన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండగా ఢిల్లీ హైకోర్టుకు వెళ్లడం ఏమిటి? ఏది ఏమైనా జగన్‌రెడ్డి అండ్ కో పెడబొబ్బలు పెడుతున్నట్టుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు లేవు. సోషల్ మీడియాలో పచ్చి బూతులతో విరుచుకుపడుతున్న వారిపై కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగ్రహం ప్రదర్శించాకే ప్రభుత్వంలో కదలిక వచ్చింది. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరిట అరాచకంగా ఇళ్లలోని ఆడవారి వ్యక్తిత్వ హననానికి పాల్పడటాన్ని ఏ చట్టం మాత్రం అనుమతిస్తుంది? ఈ ఆరు నెలల్లోనే రాష్ట్రంలో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని జగన్ అండ్ కో భావిస్తుంటే అది వారి ఇష్టం.

ఎప్పటి సంగతో సరే... ఇప్పుడు మాకేంటి?.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు పనితీరు విషయానికి వద్దాం. ఏ ముఖ్యమంత్రి కూడా ఆరు నెలల్లో అద్భుతాలు సృష్టించలేరు. అందునా కుప్పకూలిన వ్యవస్థలను గాడిలో పెట్టడమే ఇప్పుడు ప్రభుత్వానికి అతి పెద్ద సవాల్‌గా ఉంది. ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి చెప్పే పనిలేదు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలో ప్రధానమైనవి ఇంకా అమలు కావడం లేదు. ప్రజలు కూడా వేచి చూసే ధోరణితోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రెండు రోజులపాటు సమావేశం నిర్వహించారు. శుక్రవారం నాడు 'విజన్–2047' ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు వ్యవహార శైలిని నిశితంగా పరిశీలిస్తే, ఆయనలో కొన్ని పాత వాసనలు పోయినట్టుగా కనిపించడం లేదు. ముఖ్యమంత్రి అంటే సీఈవో మాత్రమే కాదు, స్వతహాగా రాజకీయ నాయకుడు.

# కళ్యాణ లక్ష్మి షాది ముభారఖ్ చెక్కులు పంపిణీ చేసిన.. ఎమ్మెల్యే విజయ్



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 14 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 15 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు15,01,740 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ వివాహం జరిపిన ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ 500 బోనస్ తో పాటు సంక్రాంతికి రైతు భరోసా అందిస్తున్నామన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కూడా వడ్ల గింజ కట్టింగ్ లేకుండా కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసామన్నారు.యాసంగిలో సన్నవడ్లు సాగు చేసుకున్న రైతులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ అందిస్తుందన్నారు.సంక్రాంతి తర్వాత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందన్నారు.ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలను మోసం చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. మండల తాసిల్దార్ నూతన భవన నిర్మాణానికి 50 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీసా రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎండి రహీం ఖాన్ నాయకులు మేడీ అశోక్,రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్, శ్రావణ్ కుమార్, ఆశాడపు సురేష్,మోటం రాజశేఖర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ భూములను కబ్జా నుంచి కాపాడాలని

## హిందువాహిని నాయకులు.. ఎమ్మెల్యేకు వినతి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 14 అక్షరం న్యూస్:** మండలంలోని పెగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ చర్చి నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని ప్రభుత్వ భూములను కబ్జా నుంచి కాపాడుకోవాలని డిమాండ్ చేస్తూ హిందువాహిని నాయకులు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకార్ సాయికుమార్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రభుత్వం నుండి గానీ, సంబంధిత అధికారుల నుండి గానీ ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా చర్చి నిర్మాణ చేశారన్నారు. ఇదే విషయమై మండల తహశీల్దారు, కార్యదర్శికి సమాచారం ఇచ్చినా ఫలితం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన చర్చి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి, ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని సాయికుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూవాహిని ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఫిర్యాదు లేఖ అందించిన వారిలో కాల్వశ్రీరాంపూర్ బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, వేల్పుల రమేష్,పిల్లలమర్రి రాములు, పోగుల శ్రీనివాస్, శతల్ల కుమార్, దాత రాకేష్, శ్యాంసుందర్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి ప్రతినిధి , డిసెంబర్ -15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో గ్రూప్–2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దివారం పెద్దపెల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4410 మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హజరు కాగా, 4568 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు దూరమవుతున్న సంక్షేమ ఫలాలు

- అనర్హులకు లేబర్ కార్డులు మంజూరు
- పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు
- పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ... లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల పెళ్ళికానుక 30 వేలు,మెటర్నటీ 30వేలు, ప్రమాద బీమా 6 లక్షలు, శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు వస్తాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్ల లేబర్ ఆఫీసర్లతో కుమ్మక్కై డిపార్ట్మెంట్ ఏజెంట్లమని చెప్పుకుంటూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మీరు ఏ పని చేసిన సరే డబ్బులు ఇస్తే మీకు లేబర్ కార్డు ఇస్తామని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం దినచర్యగా పెట్టుకున్నారు అని అన్నారు. అర్హులకు అందవలసిన సంక్షేమ పథకాలు అనర్హులకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో లేబర్ కార్డు అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వ్యవహారం నడుస్తుందన్నారు.లేబర్ కార్డు ఇప్పిస్తామని మీ ఇంటికి మీ గల్లీలో కానీ ఎవరైనా వస్తే అలాంటి వారిని తరిమి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఏజెంట్లమని చలామణి అవుతున్న వారిని అధికారులు పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్,సురేష్,శంకర్,రాములు,మల్లయ్య, విష్ణువర్ధన్, సమ్మయ్య,సారయ్య, సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ

## ...భరోసా సంస్థ చేయూత



**పెద్దపల్లి రూరల్ డిసెంబరు 14 అక్షరం న్యూస్**

భరోసా ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కాపులపల్లి గ్రామంలో పిట్టల పుష్పలత అనే మహిళకు కుట్టుమిషన్ను అందజేయడం జరిగింది. పుష్పలత జీవనోపాధికి ఇబ్బంది పడుతుందని తెలుసుకొని మాదరవేనా మల్లేష్ గారు భరోసా సంస్థను ఆశ్రయించడం జరిగింది.. స్పందించిన భరోసా వ్యవస్థాపకురాలు నసీమా వెంటనే స్పందించి మహిళకు కుట్టు మిషను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రముఖ సమాజ సేవకులు రబ్బాని గారు మల్లేష్ అభిరామ్ మహేష్ రాజేష్ మరియు గ్రామ వాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. భరోసా ఆధ్వర్యంలో నిత్యాసర వస్తువులు మరియు పిల్లలకు ఉపయోగపడే బుక్కు లు వ్యాధులు నోటుబుక్కులు తల్లితండ్రులు లేని విద్యార్థులకు ఫీజులు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని ఇంకా ఎవరికైనా జీవనోపాధికి ఉపయోగకరంగా ఉండే మిషన్స్ కావాలంటే వెంటనే సంప్రదించాలని వ్యవస్థాపకురాలు నసీమా గారు తెలియజేయడం జరిగింది. మాకు సహకరించిన తాతలు అందరికీ పేరుపేరునా నా ధన్యవాదాలు తెలియజేశారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/డిసెంబర్ 10(అక్షరం న్యూస్)** గంగారం మండలం లోని బూర్క వారి గూడెం గ్రామానికి చెందిన మేడ పెద్ద బుచ్చయ్య వయస్సు 75 అనారోగ్యం తో చికిత్స పొందుతూ స ఆదివారం ఉదయం 3 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి.

# సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

### -ఏళ్లు గడుస్తున్న రైతుల గోడు పట్టదా...

### - సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్.





**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 15.**

రైతుల సాగు భూములకు ప్రభుత్వం తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని 2.3వ వార్డు జమండ్లపల్లిలోవార్డు బాధ్యురాలు పిట్టల తిరుపతమ్మ అధ్యక్షతన ప్రజాసమస్యల అధ్యాయనికి ఇంటింటికి సిపిఎం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని2.3వార్డులు జమండ్లపల్లిలో గత 40సం..రాలుగా సాగుచేసుకుంటున్న 70శాతం రైతులకు పట్టాలు రాకపోవడంతో రైతు బీమా, రైతు బందు లాంటి ప్రభుత్వ పతకాలు పొందలేక పోతున్నారని అన్నారు.అనేక సార్లు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పలుమార్లు చెప్పుకున్న చేద్దాం చూద్దాం అంటూ దాటావేశారని అన్నారు.పోరాటాల ద్వారానే రైతులకు పట్టాలు వస్తాయని సిపిఎం పార్టీ అధికారులు పట్టాలు ఇచ్చేంతవరకు రైతులకు అండగా ఉంటుందని పట్టాలు సాధన కొరకు నిరంతరం ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.పోరాటాల ద్వారానే పట్టణం లోని 5వేల మంది పేదలకు ఇంటి పట్టాలు ఇప్పించిన ఘనత ఎర్ర జండాదే అని అన్నారు.వార్డుల్లో పూర్తిగా మురుగునీటి కాలువలు లేకపోవడం తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.పింఛన్ లు రేషన్ కార్డులు ఇంకా అందని వాళ్ళు చాలా మంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అర్హులైన నీరు పేదలను గుర్తించి ఇందిరామ్మా ఇండ్లు ఇవ్వాలని లేని వెడల ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వార్డు భాద్యులు ఎలకటి సైదులు. దొడ్డా రాజేశ్వరి.కొప్పుల వెంకన్న. అక్కెన పల్లి విజయ్.బొమ్మగాని మహేష్ %వీణ% మాదిన.బుర్ర కవిత. బుర్ర కార్తీక్. పిరల కుమార్. కొప్పుల ఎల్లమ్మ. మక్కాల సురేష్.తదితరులు పాల్గున్నారు.

# గౌడజన హక్కుల పోరాట సమితి నూతన మండల కమిటీ ఎన్నిక



**కొడకండ్ల,డిసెంబర్15(అక్షరం న్యూస్): జనగామ :**

గౌడ జన హక్కుల పోరాట సమితి కొడకండ్ల మండల నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఆదివారము మండల కేంద్రంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా దండంపెల్లి సోమయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడిగా, నూనె ముంతల ఎల్ల గౌడ్, బాల్నే మహేందర్ గౌడ్, కోశాధికారి నిమ్మల మహేష్ గౌడ్, అధికార ప్రతినిధిగా నలమాస యాకన్న గౌడ్ , సహాయ కార్యదర్శి ముత్యం మధు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల యువజన అధ్యక్షుడిగా కోల నరేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు ఏలికట్టే విజయకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని, ఈ సందర్భంగా అవకాశం కల్పించినం దుకు కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బాల్నే వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి

### -పొంతన లేని సమాధానాలతో రైతుల్లో అయోమయం.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 15.**

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని దళిత రైతు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లాలోని కురివి మండల పరిధిలోని దేవాలయ సెంటర్లో శాంతియుత నిరసన దీక్ష చేపట్టారు. కురివి మండలంలోని సత్తుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు బేతమల సహదేవ్ రూ.80వేలు రైతురుణమాఫీ కాకపోవడంతో తనకు ఎందుకు మాఫీ కావడం లేదంటే అధికారుల నుంచి పొంతన లేని సమాధానాలు చెప్పుతూ దాటి వేత ధోరణి అవలంబించడాని నివసిస్తూ శాంతియుత నిరసన దీక్షకు పూనుకున్నట్లు తెలిపారు. తక్షణమే దీనిపై ప్రభుత్వం స్పందించి రుణమాఫీ విషయంలో అధికారులకు సరియైన సూచనలు చేస్తూ అర్హులైన ప్రతి రైతుకు రుణమాపు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వైద్యులు జాటోత్ రామచంద్రనాయక్ ఇట్టి విషయాన్ని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, తన నియోజకవర్గ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.తనతోపాటు, రూ.2లక్షల లోపు ఋణాలు ఉండికూడా మాఫీ వర్తించని రైతుల సమస్యను దయతో పరిష్కారమే విధంగా చూడరని కోరారు. ఈ దీక్షకు టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవిసొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ రవి, బాదావత్ రాజునాయక్, నూతక్కి సాంబశివరావు, ఇరుగు వెంకన్న, మట్టి చిన్నసైదులు, వీరభద్రం, సిపిఐ కురవి కార్యదర్శి తురక రమేష్, జర్నలిస్ట్ తోకల రామచంద్రు తదితరులు సంఘీభావం తెలిపారు.రాష్ట్రప్రభుత్వం స్పందించి అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ ఖచ్చితంగా అందేలా చూడాలని కోరారు.

# ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తాం

### -ప్రజా సంక్షేమమే పార్టీ దేహం...

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ సారథ




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 15.**

ప్రజలు ఆదరించి గెలిపిస్తే అభివృద్ధికి చేస్తామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని 18 వ వార్డు సిపిఐ ఎన్నికల సన్నాక సమావేశం షికార్ ఖాన్ గడ్డలో సిపిఐ 18వ వార్డు కన్వీనర్ రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోవు పురపాలక సంఘ ఎన్నికల్లో 18 వ వార్డులో సిపిఐ జెండా ఎగిరేస్తామని అన్నారు, త్వరలో జరుగునున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ వార్డుల్లో సిపిఐ జయ భేరి మోగిస్తునట్టు తెలిపారు. మహబూబాద్ మున్సిపాలిటీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థులను మెజార్టీ వార్డుల్లో ప్రజలు గెలిపించాలని వారు కోరారు, గత బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలో ప్రజల పక్షాన పోరాడింది సిపిఐ మాత్రమే అన్నారు. నాడు పన్నుల భారం మోపినప్పుడు సిపిఐ ఉద్యమించిందని ప్రజల పక్షాన పోరాడింది తామేనని తెలిపారు. మున్సిపాలిటీ లో ఇటు ప్రజాక్షేత్రంలో సిపిఐ అనునిత్యం మానుకోట పట్టణ ప్రజల కోసం ఉద్యమిస్తుందని అన్నారు. అనంతరం జరిగిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశంలో బి విజయసారథి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవాలను డిసెంబర్ 26న జయప్రదం చేయాలని కోరారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఒక్కటే అన్నారు. డిసెంబర్ 29న అమరజీవి ధర్మన్న వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తోట విజయ్ తలారి వెంకటేశ్వర్లు, వర్ధంతులను జయప్రదం చేయాలన్నారు. దేశంలో ఈ వంద సంవత్సరాల నుండి ప్రజల కోసం పోరాడిన మొనగాడి పార్టీ సిపిఐ అని అన్నారు, రాబోతున్నటువంటి కాలంలో ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్లవెంకన్న, వెలుగు శ్రవణ్ కేదాసు రమేష్ చిదిరాల జ్ఞానేశ్వర్ తోట రాజకుమారి నాగేల్లి యాకమ్మ మాలోతు రవీందర్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మంద శ్రీను దేశ పల్లి తరుణ్ బాదావత్ సురేష్ కిషోర్ అనిల్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

### ...నిజాయితీతో పని చేస్తే ప్రజల్లో గుర్తింపు..... రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ..యాసంగిలోనూ సన్నవడ్లకు రూ.500 బోనస్ ...పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు ఎమ్మెల్యే

### పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే విజయ రమణారావు





**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 15 అక్షరం న్యూస్**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ అన్ని రకాల అవినీతి అక్రమాలు చేపడుతూ నియంత పాలన కొనసాగించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళుతుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ విపక్షాలు చేపడుతున్న దుష్ప్రచారానికి తగిన జవాబు చెప్పాలని ఆయన సూచించారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆదివారం రోజున మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి మరియు పాలకవర్గనికి సభ్యులను ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంచే మార్కెట్ రీజనల్ డైరెక్టర్ పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి, పాలకవర్గం సభ్యులుగా ఆళ్ల సుమన్ రెడ్డి పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ కొమ్ము కర్ణాకర్ గౌరెడ్డిపేట, సోమ చంద్రయ్య రాగినేడు, మాడగోని శ్రీనివాస్ గౌడ్ గుర్రాంపల్లి, కొలిపాక కనకయ్య కనగర్తి, వేగోళపు పెద్ద రాజేశం తుర్కల మద్దికుంట, పిట్టల కొమురయ్య పిట్టల ఎల్లయ్యపల్లి కనగర్తి, గౌస్ మియా అందుగులపల్లి, గోపతి సదానందం ఓదెల, కొల్లూరి రాంచంద్రం కొలనూరు, తిప్పారపు ప్రభాకర్ గూడెం, సరోత్తం రెడ్డి పెద్ద బొంకూర్, ఎడ్ల మహేందర్ పెద్దపల్లి ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు గత బీఆర్ఎస్ పాలనలో రైతులు అరిగోస పడ్డారని ధాన్యం కోతల పేరుతో రైతుల సొమ్ములు దోచుకున్నారని మండిపడ్డారు ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామని సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు మరో వారంలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు మార్కెట్లలో సౌకర్యాలు మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారుద. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని అలాగే పెద్దపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్దపల్లిలో బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు ప్రజల చిరకాల వాంఛ బస్ డిపో ఏర్పాటు రూ.80 కోట్లతో మానేరుపై రూపునారాయణపేట వద్ద హైలెవల్ వంతెన నిర్మాణం రూ. 80 కోట్లతో పెద్దపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించానని చెప్పారు హాస్టల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ చార్జీలు 40 శాతం పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు చేసిన పనులను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కష్టపడే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు పెద్దపల్లిలో పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామన్నారు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి పృధ్వీరాజ్ మరియు మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప ప్రకాష్ రావు తిరుపతి రెడ్డి విండో చైర్మన్లు నరసింహ రెడ్డి చింతపండు సంపత్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్ నూగిల్ల మల్లయ్య భూతగడ్డ సంపత్ బండారి రాంమూర్తి జడల సురేందర్ మస్రత్, బొద్దుపల్లి శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం కరుణగిరి చర్చిలో లెయిటి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు..



## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిషపు సగిలి ప్రకాష్

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

ఖమ్మం కరుణగిరిలో లెయిటి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. అందుకు ముందుగా ప్రత్యేక పవిత్ర ప్రార్థన పూజ నిర్వహించారు. అనంతరము జరిగిన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం మే త్రాసన బిషప్ శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ హాజరైన ఈ సందర్భంగా ప్రజలు వారికి ఘనంగా సన్మానము అందజేసినారు . క్రిస్మస్ కేకు విచ్చేసిన వారందరికీ పంచడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా బిషప్ సందేశం ఇస్తూ ప్రభువు వచ్చి ఉన్నాడు సర్వ మానవాళికి ప్రేమ శాంతి సమాధానము ఇస్తూ ఉన్నాడు దానిని అందరూ పొందుకోవాలి అని , దానికి గుర్తుగా ఈ యొక్క క్రిస్మస్ శుభ ఆశీర్వాదాలు ప్రజలందరూ పొందుకోవాలని , సర్వమానవాళి , శాంతి సహనము , సంతోషాలతో విరాజిల్లాలని ప్రజలు సుఖాలతో అందరం జీవించాలని , సమాజాభివృద్ధికి భాగస్వామ్యం కల్పించుకొని సేవాభావముతో సర్వమానవాళి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో లేటి సంఘ పెద్దలు ముత్తమాల ప్రసాదు , కొమ్మ. ప్రసాదు పాల్గొన్నారు . కరుణగిరి ఫాదర్ మాథ్యూ రాజు , సెక్రెటరీ ఫాదర్ , విజయ్ సహాయక గురువులు అంతోని , సెమినారి గురువులు జయరాజు , చార్లెస్ , వినయ్ తదితరులు ఈ యొక్క ప్రార్థనలో పాల్గొన్నారు . వీరితోపాటు సంఘ పెద్దలు సుదర్శన రావు , నాగరాజు , అంతోటి. రామకృష్ణ , బాలయ్య , బాలస్వామి శాస్త్రి , భాస్కర్ , చిరంజీవి , మోహన్ రావు , జనార్ధన్ , సుందరి , సరోజిని , పద్మ తంబిరాజ్ , ప్రభాకర్ వీరబాబు మరియు ఖమ్మం లో గల వివిధ చర్చిలు , రఘునాథపాలెం , బల్లేపల్లి రమణ గుట్ట, దానవాయిగూడెం , కరుణగిరి , గుట్టల బజార్ , గిరి ప్రసాద్ నగర్ , తదితర ప్రాంతాల నుండి ప్రభు బిడ్డలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన.. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

కొణిజర్ల మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామ పంచాయితీ లోని ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గుడిపల్లి బిక్షం దంపతులను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... పదవి ఉన్న లేకున్నా మీకోసం అండగా ఉంటానని అధైర్య పడవద్దని తెలిపి అనారోగ్యంతో బాధ పడుతున్న కనగంటి రమాదేవి ని పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటేశ్వర్లు, ఉప్పతల ఎల్లయ్య, మరికంటి ఎల్లయ్య, వీరబాబు, సోల శ్రీను,మధార్, పసుపులేటి శ్రీను, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగంపేట లో నితావసర సరుకుల పంపిణీ

**చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 15 (అక్షరం న్యూస్ )**

గామ ఫౌండేషన్ సీఈవో దుర్గా ప్రసాద్ ఆదేశాల మెరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకి ఆహారభద్రత లో భాగంగా ఆదివారం రోజున గామా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డెరైక్టర్ జోగు (నర్సయ్య)పోలు, గామా ఫౌండేషన్ చొప్పదండి ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ ,ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ ల ఆధ్వర్యం లో రాగం పేట గ్రామం లో 20 కుటుంబాలకి ఆహారభద్రత లో భాగంగా చొప్పదండి పట్టణం లో 10 కుటుంబాలకి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా రాగం పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ లత - రాజేశం,తాజా మాజీ ఎంపీటీసీ సింగి రెడ్డి కృష్ణ రెడ్డి లు హాజరు అయినారు. ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి ఎంసీవోలు గసికంటి సమత,మామిడి లత, కల్లెపల్లి శైలజ. కుక్కల శిరీష,గ్రామస్తులు పాల్గొన్నారు.



## సహారా' బాధితులకు న్యాయం చేయాలి




**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 15(అక్షరం న్యూస్):**

సహారా ఇండియా బాధితులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా జన్ ఆందోళన్ సంఘర్ష న్యాయ మోర్చా జాతీయ అధ్యక్షురాలు పూజిత మిశ్రా అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో అఖిలభారత సహారా బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సహారా రూ.86 లక్షల కోట్ల వ్యాపారం నిర్వహిస్తే సంబంధిత స్కీములకు సంబంధించి మెచ్యూరిటీ పూర్తయిన బాధితులకు డబ్బులు చెల్లించలేదని ఆరోపించారు. పేద ప్రజలు పొదుపు చేసుకున్న డబ్బులను వారికి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గత 15 ఏళ్లుగా పోరాటం చేస్తున్న సహారా ఇండియా సంస్థ పొదుపు చేసిన వారికి డబ్బులు తిరిగి చెల్లించడం లేదని మండిపడ్డారు. 2022 లో సహారా పరివార సంస్థ నిషేధించబడిందని తెలియక నేటికీ ప్రజలు నమ్మి పొదుపు చేస్తున్నారని పేర్కొన్నారు. సహారా లో పొదుపు చేయకుండా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నామన్నారు. భీమదేవరపల్లి మండలంలో అధిక వడ్డీ వస్తుందని నమ్మించి సహారా ఏజెంట్లు, బ్రోకర్లు మోసం చేస్తున్నారని వాపోయారు. సహర సంస్థ చేసిన మోసాలను సరిచేస్తూ ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం సొమ్ము జమచేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గెలుపొందిన కుక్కల మహేష్ ను అభినందించిన..

### - డాక్టర్ తుమ్మల యుగంధర్

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఇటీవల జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గెలుపొందిన కుక్కల మహేష్ ను డాక్టర్ తుమ్మల యుగంధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్,వేజెల్ల సురేష్ గారు,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మహ్మద్ అశ్రీఫ్,నాళం సతీష్, దొబ్బల సురేష్, బెల్లంకొండ వాసు, యలనాటి కోటేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య, కాటేపల్లి క్రాంతి, తుపాకుల శ్రీను, కూరపాటి ఉదయ్ ,ఆల్ సాద్,కుక్కల మహేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

వైరా స్థానిక ఆర్ సి ఎం చర్చ్ లోసెమీ క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు జన్మదిన వేడుకలను ప్రతి క్రైస్తవుడు..ప్రేమ, శాంతి, సహనంతో జరుపుకోవాలని.. ఎదుటి వ్యక్తిలో మంచిని గుర్తించి పండుగను జరుపుకోవాలని అన్నారు.. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ మాదాను రాజు, చర్చి సభ్యులు తప్పెట రవి, జగదీష్, శ్రీకాంత్, జోజి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.. మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మేనల్లుడు మరియు యాదవ మహాసభ నాయకులు సత్తి వెంకన్న - ఉపేంద్రమ్మ ల కూతురు చి. భార్గవ్ =చి. ల. సౌ!! స్వాతి ల వివాహం స్థానిక లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. వివాహ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, దిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మరియు జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మరియు యాదవ మహాసభ నాయకులు పాల్గొని నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ ప్రముఖులంతా ఒకచోట కూడి ఇటీవల జరిగిన యాదవ వన సమారాధన కార్యక్రమం, ఖమ్మం జిల్లాలో గతంలో యాదవ కురుమల హక్కుల సాధన కొరకు జరిగిన భారీ ధర్నా, రాస్తారోకో లతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాల గురించి విపులంగా చర్చించుకుని , రాబోయే ఒకటి రెండు నెలల్లో అలాంటి కార్యక్రమాలు చేపట్టుటకు సిద్ధం కావలసిందిగా నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో వరుడి తల్లిదండ్రులు చింతల చెరువు వెంకటేశ్వరరావు వెంకట నరసమ్మ,,మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు , బండారు ప్రభాకర్, పొదిలి సతీషు తెల్లబోయిన రమణ, కన్నబోయిన రవి, రమేష్, సత్తి వలరాజు, మల్లేశం, చేతుల తిరుపతిరావు, యరగొర్ల రామకృష్ణ పల్లెబోయిన శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు రవికుమార్ ని అభినందించిన.. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**ఖమ్మం/వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

వైరా మండల కాంగ్రెస్ సేవా దళ్ నాయకుడిగా వైరా కు చెందిన గో%శీ%డేల రవికుమార్ ఎంపిక కావడం చాలా సంతోషదాయకమని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సేవా కార్యకర్తలు పని చేస్తారని వారితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వైరా మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళ్లే విధంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు రామ సహాయం రఘురామిరెడ్డి రేణుక చౌదరి లకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గొ%శీ%డెల రవికి అభినందన తెలియజేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొని మాట్లాడి ఆయనను అభినందించినారు .రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, రాష్ట్ర కార్యదర్శి కొదుమూరు దయాకర్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ , కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర నాయకులు కట్ల రంగారావు మండల అధ్యక్షులు నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, దాసరి ఇమ్మానుయేలు, కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్ తదితరులు పాల్గొని అభినందించారు.

## పంచాయతీ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక..

### అధ్యక్షులుగా ఆళ్ల శ్రీనివాసరావు,

**ఖమ్మం/వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**



వైరా మండల పంచాయతీ కార్మికుల నూతన కార్యవర్గం ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలో నిర్వహించిన పంచాయతీ కార్మికుల ఆత్మీయ సమావేశంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా తేళ్లూరి రాజేష్, కార్యదర్శిగా కొరివి శ్రీను, కోశాధికారిగా గొర్రెముచ్చు రాకేష్, సలహాదారులుగా మహేష్, వెంకటనారాయణ రెడ్డి, లక్ష్మాచారి, కొండలు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా పంచాయతీ కార్మికుల సమస్యల ప్రభుత్వానికి తెలిసేలా కృషిచేసి ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలు కార్మికులకు చేరేలా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అప్పులపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా?

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్..

రాష్ట్ర అప్పులపై బిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఫైర్..
గత బిఆర్ఎస్ పాలకులు తినడానికి అప్పులు చేస్తే...
వాటిని తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసింది..
పదేళ్ల కాలంలో 7,11,911 కోట్లు అప్పులు చేసిన గత బిఆర్ఎస్ సర్కార్..
ఈనెల 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు చెల్లిస్తాం ..
సంక్రాంతి పండుగకు రైతు భరోసా డబ్బులు రైతులకు ఇస్తాం ..
రైతులకు, వ్యవసాయానికి ఏడాదిలో రూ.50,953 కోట్లు ఖర్చు పెట్టిన ప్రజా ప్రభుత్వం ..
సన్న వడ్ల బోనస్ ద్వారా ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలు అదనంగా రైతులకు లబ్ధి..రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి కొత్తగా నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు ..
ఖమ్మం మీడియా సమావేశంలో వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర ఆర్థిక, అప్పుల పరిస్థితిపై ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫైర్ అయ్యారు. ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7,11,911 కోట్ల రూపాయల అప్పులకు సంబంధించి తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని తెలిపారు. నేడు తాము అప్పులు చేసినట్లుగా ఆ పార్టీ ప్రచారం చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ తినడానికి అప్పులు చేస్తే.. వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసిందని క్లారిటీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.54, 118 కోట్లు అప్పులు చేయగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు మొత్తం 66,782 కోట్ల రూపాయలు బ్యాంకులకు కట్టామన్నారు. అసెంబ్లీ లో ఎవరు ఎన్ని అప్పులు చేశారో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నాటికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్న అప్పులు 72,658 కోట్లు రూపాయలు ఉండగా, 2024 నాటికి 3,89,673 కోట్ల రూపాయలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని వివరించారు. కార్పొరేషన్ల పేరిట ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి తీసుకున్న అప్పులు 2014 నాటికి 5,893 కోట్ల రూపాయలు ఉండగా, 2024 నాటికి 95,462 కోట్లు, ప్రభుత్వ గ్యారెంటీ లేకుండా వివిధ కార్పొరేషన్లు నేరుగా చేసిన అప్పులు 2014 నాటికి ఏమీ లేకపోగా, 2024 నాటికి 59,414 కోట్లు రూపాయలు అప్పు గత పాలకులు చేశారన్నారు. ఇవే కాకుండా గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, హాస్పిటల్, ఉద్యోగుల జిపిఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రియంబర్స్మెంట్ తదితర వాటికి అప్పుగా పెట్టినవి 40,154 కోట్ల రూపాయలు ఉన్నాయని, వీటన్నిటిని కలిపితే మొత్తం రూ.7,11,911 కోట్ల అప్పుల భారాన్ని గత బిఆర్ఎస్ పాలకులు ప్రజలపై మోపి తగుదునమ్మ అంటూ కేటీఆర్, హరీష్ రావులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా రాష్ట్ర అప్పుల గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులకు బ్యాంకులకు 2014 నాటికి సంవత్సరానికి రూ.6400 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించగా, గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల అప్పులు మరియు వడ్డీలు కట్టడానికి 66,782 కోట్ల రూపాయలు చెల్లించే దుస్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకెళ్లి గాయి, గాయిగా అరవడం దేనికని నిలదీశారు. టిఆర్ఎస్ నాయకులకు గాలి మాటలు చెప్పడం, లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు భ్రమలు కల్పించి ప్రజలను మోసం చేయడం బాగా తెలుసని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత బిఆర్ఎస్ పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం అప్పుల గురించి శ్వేత పత్రం అసెంబ్లీలో విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు చెప్పామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తున్నదని వివరించారు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి రెండు విడతల్లో 12 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని ఈనెల 28న అమలు చేయబోతున్నామన్నారు.

దేశ స్వాతంత్రం కోసం ఏర్పడిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబర్ 28న రాష్ట్రంలోని నిరుపేద కూలీల కుటుంబాలకు మొదటి విడతగా 6 వేల రూపాయలను ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా రైతు భరోసా చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతుబంధు డబ్బులు ఇస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రెండు
లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ కేవలం 15 రోజుల్లోనే వారి ఖాతాల్లో నేరుగా 21 వేల కోట్ల రూపాయలను జమ చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు.

**రైతుల కోసం ప్రజా ప్రభుత్వం 50,953 కోట్లు ఖర్చు చేసింది..**

ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా 50,953 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని వివరించారు. రైతు భరోసా కు 7625 కోట్లు, రైతు రుణమాఫీకి 21 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా ప్రీమియం చెల్లింపుకు 1514 కోట్ల రూపాయలు, ఫర్ డ్రాప్ మోర్ క్రాప్ కొరకు 40 కోట్ల రూపాయలు రైతులకు విత్తనాల సరఫరా నిమిత్తం 36 కోట్ల రూపాయలు, వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తున్న సబ్సిడీకి 11,270 కోట్ల రూపాయలు, వ్యవసాయానికి కావలసిన సాగునీరు (ఇరిగేషన్) పనుల కోసం 9,795 కోట్లు, మొత్తం 50, 953 కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిబద్ధత చాటుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని పూర్తిగా విస్మరించగా ప్రజా ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు చెల్లించిందని వెల్లడించారు.

బిఆర్ఎస్ కట్టామని చెప్పుకుంటున్న కాలేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన ప్రాజెక్టుల నుంచి పారిన నీళ్లతో పండిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లో రైతులకు చెల్లిస్తున్నామని చెప్పారు. సన్న ఓట్లకు క్వింటాకు 500 బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. సన్న వడ్లపై క్వింటాకు ఇస్తున్న 500 బోనస్ ద్వారా ప్రతి ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలను అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. 1.20 లక్షల కోట్ల రూపాయలతో గొప్పగా, అద్భుతంగా కాలేశ్వరం కట్టామని బిఆర్ఎస్ నాయకులు చెప్పారని, కానీ కాలేశ్వరం తో సంబంధం లేకుండా ఈ ఏడాది వారి ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు.

**రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయాలు..**

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం రామగుండం ఆదిలాబాద్ వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేస్తున్నామన్నారు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మోసిని ప్రక్షాళన చేసి పునర్జీవం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందిస్తామన్నారు.

# చట్టసభల్లో ఖమ్మంజిల్లా మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి...



**టిపిసిసి మాజీ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్**

**హైదరాబాద్ లో జరిగిన "మాదిగ గ్లోబల్ సమ్మిట్ మీటింగ్" లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి.**

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 15( అక్షరంన్యూస్)**

అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుండి దశాబ్దాల కాలంగా చట్టసభల్లో అవకాశాలు కల్పించడం లేదని, కనీసం ఎమ్మెల్సీ స్థానంలో నైనా ఖమ్మం జిల్లా మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి, రాష్ట్ర నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన "మాదిగ గ్లోబల్ సమ్మిట్ మీటింగ్" లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సి శాసనసభ స్థానాల్లో మాల సామాజిక వర్గానికి కేటాయించారని, మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. జిల్లాలో ఎస్సీ జనాభాలో 14 శాతం మాదిగలే ఉన్నారని, అతిపెద్ద కులంగా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించేందుకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులతో పాటు భద్రాచలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవిని మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు.

# వైరా సాయి మందిరంలో దత్త జయంతి..



**ఖమ్మం/వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

వైరా సాయిబాబా మందిరంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. భక్తులు దత్త జయంతి వేడుకలు నిర్వహించి సాయిబాబాను దర్శించుకుని పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు మాట్లాడుతూ దత్త జయంతి అనేది విష్ణు అవతారమైన దత్తాత్రేయుని గౌరవార్థం జరుపుకునే హిందూ పండగని దత్తాత్రేయ భగవానుడు బ్రహ్మ విష్ణు మరియు శివుని సమ్మేళన అవతారంగా నమ్ముతారని వివరించారు. భక్తుల విశ్వాసం మరియు సమయం యొక్క అడ్డంకులను అధిగమిస్తూ జ్ఞానం మరియు స్వీయ సాక్షాత్కారానికి ప్రతి కని అనుచరులు నమ్ముతారు దత్త జయంతి పౌర్ణమి రోజున వస్తుందని దీనిని పూర్ణిమ అని కూడా అంటారని తెలిపారు. అనంతరం మహిళా భక్తులచే దత్తాత్రేయునికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు..

# ఈత చెట్టు పై నుండి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండల రాగినేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆకుల కొమురయ్య గౌడ్ ఆదివారం ప్రమాద వశాత్తు ఈత చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి.అనంతరం స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. గాయాల పాలైన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని గౌడ కులస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల నూతన కమిటీ ఎంపిక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా)డిసెంబర్ 15 అక్షరం న్యూస్:**

మంథని డివిజన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ల నూతన కమిటీ ని ఆదివారం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు ముప్పిడి నాగేష్ ఆధ్వర్యంలో మంథనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రామగిరి మండలం నుండి మంథని డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఏంజల సతీష్, కార్యదర్శిగా కన్నూరి రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షునికి, ఉపాధ్యక్షునికి తోటి ఫీల్డ్ అసిస్టెంట్ నాయకులకి ఎన్నికైన నాయకులు ప్రత్యేకతలు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 15.**

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పెల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న అధ్యక్షతన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మానవ కోణంలో ఆలోచించి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధకరించాలని డిమాండ్ చేశారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జరిగే సమ్మెకు మాల మహానాడు నాయకులు మద్దతివ్వాలని జిల్లా కమిటీలకు, రాష్ట్ర కమిటీలకు పిలుపునిచ్చారు.సుప్రీంకోర్ట్ చెప్పిన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇది జీతం ఉద్యమం కాదు ఆత్మగౌరవం తో ఉన్న జీవితం కోసం ఉద్యమన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, నాయిని భరత్, సాత్విక్, రంజిత్, అఖిల్ తదితరులు ఉన్నారు.

# రోడ్డుపై ధాన్యం కుప్ప...

## ద్వి చక్రవాహనదారుడికిగాయాలు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ డిసెంబర్ 15(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడికి గాయాలయ్యాయి గొంది కృష్ణ అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం కొత్త గూడ నుంచి ముస్మి గ్రామానికి బైక్ పై వెళు న్నాడు రామాన్న గూడెం సమీపంలో ప్రధాన రహదారిపై ధాన్యం కుప్పలు ఆర బోయడంతోఅది గమనించక బైక్ అదుపుతప్పి కింద పడింది గొంది కృష్ణ తలకు (గాయాలవ్వగా ఆసుపత్రి కి తరలించారు.

# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

## భూక్య జంపన్న ఆద్వర్యంలో -జిల్లా అందత్వ నివారణ సంస్థ, ఫీనిక్స్ జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**మహబూబాబాద్ జిల్లా /కొత్త గూడ/ డిసెంబర్ 15 (అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ ఫీనిక్స్. జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ములుగు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంను మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంకు కొత్తగూడ గంగారం మండలాల గ్రామాల నుండి 300 మంది హాజరయ్యారు.ఈ శిబిరానికి పెద్దఎత్తున వృద్ధులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు, ఇతర సంబంధిత సమస్యల తో బాధపడుతున్న 100 మందికి గాను అందులో 77 మంది ని సర్జరీ నిమిత్తం, ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నానక్ రామ్ గూడా ,లోగల శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈయొక్క వైద్య శిబిరం విజయవంతం కు పూర్తి సాయ సహకారాలు అందించిన మండల నాయకులకు ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్ జంపన్న మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసేవే మా లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ను ములుగు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు, గంగారం మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డి పెల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న యాదవ్ మొండ్రాయి గూడెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి...

**ఖమ్మం/వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఖమ్మం జిల్లా వైరా మండల మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా వైరాలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పోరాడినమహెూన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు.. అంతేకాక దళితులకు దేవాలయ ప్రవేశం కోసం అందరి తో సంప్రదిస్తూ దళితుల ఉద్ధరణకై పాటు పడ్డారని అదేవిధంగా సబర్మతి ఆశ్రమంలో అజ్ఞాతంలో ఉన్నటువంటి స్వాతంత్ర సమరయోధులకు సేవ చేయటం తో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించిన ఇలాంటి మహనీయులను ఒక వర్గానికి, ఒక కులానికి పరిమితం చేయటం అనేది దురదృష్టకరం అని అన్నారు అనంతరం మండల కమిటీ కార్యదర్శి కొల్లా రాంబాబు మాట్లాడుతూ మనమందరం ఆ మహనీయుడు యొక్క గొప్పతనం తెలుసుకోవాలని పోరాటపటిమని అలవర్చుకోవాలని అన్నారు. వారి ప్రాణార్పణ ద్వారా భారత దేశంలో భాషా ప్రయోక్త ఏర్పడిందన్నారు.. ఈ కార్యక్రమంలో జల్లా అవినాష్, చల్లా వెంకటరమణ, ఆర్యవైశ్య వైరా మండల మహిళ అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత,రాయల రోజా, మిట్టపల్లి పద్మజ, వైరా పట్టణ అధ్యక్షురాలు అనుమోలు కుమారి, మిట్టపల్లి మంజుల, కొణతం గీత, వజినే పల్లి చక్రవర్తి నూకల ప్రసాదరావు, కొణతాలపల్లి నగేష్,బండారు భాస్కర్ రావు, మిట్టపల్లి భాస్కరరావు, రాయల జగదీష్, పెనుగొండ రామారావు, కొత్తూరి రమణ, మిట్టపల్లి శివ నాగభూషణం, మిట్టపల్లి భాస్కర్ రావు, రాయల వాసు, నంబూరి వెంకటేశ్వర్లు, కొదు మూరి రవి, మిట్టపల్లి జగన్, కొణతం శ్రీను, గ్రంధి లక్ష్మీ నరసయ్య, రాయపూడి వెంకటేష్,వనమా వెంకటేష్, అనుమోలు భాస్కరరావు, నాగు బండి రామారావు, కొణతం రాజారావు, కొప్పు రావూరి సత్యనారాయణ, కర్లపాటి కామేశ్వరరావు, గజ్జల మాణిక్యమ్మ,కొదుమూరి భాగ్యలక్ష్మి రాయల అన్నపూర్ణ నూకల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి కృష్ణవేణి





మిట్టపల్లి అరుణ మిట్టపల్లి సుధారాణి మిట్టపల్లి సరిత వజినేపల్లి సునీత రంగా వాసవి, అనుమోలు రజిత, వైరా మండల మెంబర్షిప్ చైర్మన్ మిట్టపల్లి విజయ్ కుమార్ వాసవి క్లబ్ వైభవం అధ్యక్షుడు బోనాల సాయి నిఖిల్, తెల్లాకుల సందీప్, వేముల కిషోర్ కాజా సైదా రావు మాలే ఉదయ్ తేజ, గుర్రం అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలి

## జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 15 :**

కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి సీజన్లో అయినా పెట్టుబడి సాయం కింద రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో వెయ్యాలని జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు,మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి,సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని గ్రామంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అందులో అందులో భాగంగా శ్రీమన్నారాయణ పురం గ్రామానికి చెందిన ఇటుకల హన్మాజీ,తూడి బిక్షపతి, తూడి ఆంజనేయులు, మల్లేష్, శ్రీనివాస్ మరికొంతమంది సిహెచ్ రాజారెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరగా వారికి సాదరంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే సంవత్సర కాలం గడిచిపోయింది, కానీ రైతుల రెండు లక్షల రూపాయలు మాత్రం కొంతమంది అందలేదు. కనుక ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతుల రెండు లక్షల రూపాయల రుణాలను బే షరతుగా మాఫీ చేయాలని అయన డిమాండ్ చేసారు.అదేవిదంగా జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు కొంతమంది చేతిలో ఆక్రమణలకు గురవుతున్నాయి.కనుక సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి కబ్జాల బారి నుండి చెరువులు,కుంటలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అయన అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు అందే విధంగా అధికారులు పథకాన్ని పారదర్శ కంగా అమలు చేయాలని అయన అన్నారు. అంతేకాదు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చ రించారు.కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు తూడి రేణు బాబు,తూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లా అండ్ ఆర్డర్ కాదు.. ప్రజా సేవకులు

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 15**



పోలీసులు అంటే చట్టాన్ని పరిరక్షించడమే కాకుండా, ప్రజాసేవ చేయడంలో ముందుంటారు.దీనికి నిదర్శనమే ఆదివారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్ష రాయడం కోసం ఓ మహిళ తక్షశిల పరీక్ష కేంద్రం వద్ద ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. తన చంటి బిడ్డతో వచ్చిన మహిళ పరీక్ష ఏ విధంగా రాయాలో అనే ఆలోచనలో ఉండగా అది గమనించిన పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పెండ్యాల దేవేందర్ మేమున్నామంటూ చంటి బిడ్డను అక్కున చేర్చుకుని తమ మహిళ సిబ్బంది లాలన పాలనతో ఆడించి సేద తీర్చారు. ఆ కన్నతల్లికి మీరు నిర్భయంగా వెళ్లి పరీక్ష రాసి రావచ్చని తెలిపారు. ఆ తల్లి నిర్భయంగా పరీక్ష రాయడానికి వెళ్ళింది. ఈ సంఘటన చూసిన పలువురు పోలీసు అధికారుల, సిబ్బంది సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.

# విటిసిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:**

సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు.తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విటిసిలో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబంధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్ష



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు నిర్వహిస్తున్న గ్రూపు 2 పరీక్ష మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది.ఉదయం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు గాను 492 మంది హజరు కాగా 440 మంది గైర్హాజరైనారు. ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయానికి చేరుకోకపోవడంతో పరీక్షకు అనుమతించ లేదు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మందికి గాను 489 మంది హజరు కాగా 443 మంది హజరు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి తెలిపారు. ఏడుగురు అంగ వైకల్య అభ్యర్థులకు సహయకులతో పరీక్ష వ్రాయించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మంథని సీఐ రాజు, రామగిరి ఎస్ఐ చంద్రకుమార్, పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## మాలల సింహగర్జన సభకు ఖమ్మం నుండి మాల మహానాడు జిల్లా నాయకులు -తరలి వెళ్లిన చల్లో గుంటూరు..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**

అక్రమ ఎస్సి వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా గుంటూరు లో నేడు జరిగే మాలల సింహగర్జన సభకు ఖమ్మం నుండి తెలంగాణా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ పల్లా రాజశేఖర్, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల (టీం) ఉమ్మడి జిల్లా బాధ్యులు జంగం లక్ష్మణ్ రావు, రిటైర్డ్ ఉద్యోగుల సంగం నాయకులు ఊళ్ళోజు జగన్ మోహన్ మరియు మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్, దోమల అశోక్, గండమళ్ళ అంజిబాబు, కరాటే వేణు, జమ్మి వీరబాబు తదితరులతో పాటు కల్లూరు సత్తుపల్లి, తల్లాడ, పెనుబల్లి తిరుమలాయపాలెం చింతకాని ఖమ్మం మధిర తదితర మండలాల జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి వెల్లారు.

# ప్రజల ప్రాణాలు పోతే డిఎంహెచ్వో స్పందిస్తాడా

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపి డాక్టర్లు...**
**ఎందుకింత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు డి ఎం హెచ్ ఓ సారు అని ప్రశ్నిస్తున్న ప్రజలు....**
**ఆగేనా ఆర్ఎంపీల ఆగడాలు..?**
**తెలిసి తెలియని వైద్యంతో హడలెత్తిస్తున్న ఆర్ ఎంపీలు**
**ఫిర్యాదులు చేసినా స్పందించని జిల్లా వైద్యాధికారులు**
**లంచాల కోసమే అంటూ మండిపడుతున్న ప్రజలు**
**ఆరోగ్యశాఖ మంత్రి , వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అయినా చర్యలు తీసుకోవాలంటూ ప్రజల వేడుకోలు**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 15 / అక్షరం న్యూస్ :**
మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి లోని బాబుల్ రెడ్డి నగర్ లో ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. తెలిసి తెలియని వైద్యం చేసి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స్థానికంగా కొందరు ఆర్ఎంపీ ముసుగులో వైద్యం చేస్తూ ప్రజలకు కొత్త కొత్త ఆరోగ్య సమస్యలను సృష్టిస్తున్నారు. తెలిసీ తెలియని వైద్యం ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా చేస్తుంది. అయినా స్థానికంగా వైద్య ఆరోగ్యశాఖ, అధికారులు సంబంధిత అధికారులు నిద్రమత్తులో తూగుతుందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆర్ఎంపీ డాక్టర్లు తమ ప్రతాపం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రజల ప్రాణాలను సైతం ఈ ఆర్ఎంపీ డాక్టర్లు బలి తీసుకుంటున్నా అవి వెలుగులోకి రావడం లేదు. దీంతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే వాదనలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన వైద్య శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో వారు ఎన్ని దారుణాలు చేసినా అడిగేవారు లేరని ప్రజలు అంటున్నారు. చర్యలు తీసుకోవడానికి అధికారులు వస్తే వారికి ఏదో ఒకటి ముట్టజెప్పి వారి నోరుమూయిస్తున్నారని వాదనలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఆర్ఎంపీ డాక్టర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని స్థానికులు తెలుపుతున్నారు. ఆర్ఎంపీ డాక్టర్ల వల్ల నష్టపోయిన వారు ఏదైనా ప్రశ్నిస్తే వారిని బహిరంగంగానే బెదిరిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ప్రధానంగా సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్లో ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలు విపరీతంగా పెరిగిపోయాయి. వారు వచ్చిరాని వైద్యం చేస్తూ స్థానికంగా ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. స్థానికంగా పారిశ్రామిక వాడ ఉండడంతో అక్కడ స్థానికులతో పాటు స్థానికేతర ప్రజలు, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు జీవనం సాగిస్తారు. వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా ఆర్ఎంపీ డాక్టర్లనే ఆశ్రయిస్తుంటారు. వైద్యం తెలియని ఆర్ ఎంపీలు వైద్యం చేసి వారి వద్ద నుంచి డబ్బులను ఈ ఆర్ఎంపీలు లాగేస్తున్నారు. దీనికి తోడు ఈ ఆర్ఎంపీ డాక్టర్లకు సహకరించేందుకు మెడికల్ షాపుల నిర్వాహకులు సైతం తమ చేతి వాటాన్ని రోగులపై చూపుతున్నారు. మెడికల్ షాపుల పేరుతో రోగుల నుంచి వందల రూపాయల బిల్లులు వసూలు చేస్తూ రోగులకు దడ పుట్టిస్తున్నారు. స్థానికంగా ఆర్ఎంపీల ఆగడాలను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
స్పందించని వైద్యాధికారులు..?బాబుల్ రెడ్డి నగర్ ఆర్ఎంపీ డాక్టర్ల తీరుపై ఎన్ని అనుమానాలు వచ్చినా స్పందించడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు అంటున్నారు. జిల్లా వైద్యాధికారులకు ఆర్ ఎంపీల మీద ఎందుకు అంత ప్రేమో అర్థం కావడం లేదని ప్రజలు బాహటంగానే అంటున్నారు. ఆర్ఎంపీ వివరణ కోరేందుకు డీఎంహెచ్ ఓ ను సంప్రదించేందుకు యత్నించినా స్పందన రావడం లేదు. డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఉండకపోవడం, ఫోన్లోకి సైతం అందుబాటులోకి రావడం లేదు. అక్షరం దినపత్రికలో ఇప్పటికే ఆర్ఎంపీ డాక్టర్ ఫేక్ డాక్టర్ల పై పలు కథనాలు వెలువడినా అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నట్లు తెలుస్తుంది. జిల్లా వైద్య అధికారులకు బాబుల్ రెడ్డి నగర్ ఆర్ఎంపీ డాక్టర్లకు మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయా అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. ఆర్ ఎంపీలు ఇచ్చే చిల్లర కోసమే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం హెల్త్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అయినా స్పందించి నకిలీ ఆర్ఎంపీలపైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్లాంకెట్లు అందజేసిన లయన్స్ క్లబ్ శతాబ్ది



**జ్యోతి నగర్ డిసెంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
శీతాకాలంలో చలి తీవ్రతను తట్టుకునేందుకు వృద్ధాశ్రమంలో ఉంటున్న 25 మంది పేద వృద్ధులకు లయన్స్ క్లబ్ శతాబ్ది ఆధ్వర్యంలో ఆదివారం బ్లాంకెట్ స్ తో పాటు 20 వేల రూపాయల నగదు అందజేసారు.ఎఫ్ సి ఐ టౌన్షిప్ సమీపంలో గలఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఆదివారం గోదావరిఖని లయన్స్ క్లబ్ శతాబ్ది ఆధ్వర్యంలో 25 మంది వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. వీటితోపాటు వృద్ధులకు శతాబ్ది లైన్స్ క్లబ్ అధ్యక్షులు చింతల పల్లి కిషన్ రావు 5 వేల రూపాయలు, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ 5 వేల రూపాయలు, కోశాధికారి ఉల్లాల సురేష్ పదివేల రూపాయల నగదు వృద్ధులకు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమం నిర్వాహకులు పిటి స్వామి సీతారాం రెడ్డి మాధవరెడ్డి తోపాటు లైన్స్ క్లబ్ సభ్యులు కంకణాల ముకుంద రెడ్డి బాలసాని స్వామి గౌడ్ మురళీధర్ యాదవ్ సంజీవరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఎన్టిపిసిలో వైభవంగా గురు దత్తాత్రేయ స్వామి జయంతి



**జ్యోతి నగర్, ఎన్ టి పి సి డిసెంబర్ 15:**
ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం లోని హరి హర దేవాలయంలో ఆదివారం గురుదత్తాత్రేయ స్వామి జయంతి పౌర్ణమి బ్రహ్మశ్రీ వామన శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. . ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారికి అతి వైభవంగా పంచామృతాలతో, పళ్ళ రాసాలతో అభిషేకం జరిపి ప్రత్యేక పూజలు చేశారు అని అన్నారు. ఈరోజు దత్త పౌర్ణమి కాబట్టి మార్గశిర శుద్ధ పంచమి మొదలుకొని పౌర్ణమి వరకు సప్తాహం ఏడు రోజులు ఉదయము సాయంకాలము దత్తునికి అభిషేకాలు పూజలు జరుపుకున్న భక్తులందరికీ ఉన్నటువంటి కోర్కెలు తీరుతాయి అని ముఖ్యంగా సంతానలేమి వారు, వివాహం సమస్యలు ఉన్నవారు నియమనిష్టలతో పూజ చేసిన యడల కార్యసిద్ధి కలుగును అని భ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ అన్నారు. గురు దత్తాత్రేయ స్వామి ఒక మేడి చెట్టు కింద తొర్రలో కూర్చొని తపస్సు చేసి ఈపౌర్ణమి నాడు గుహలో ఉద్భవించిన రోజు కాబట్టి ఈరోజున దత్త జయంతి అని ప్రత్యేక పూజలు చేస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, నాయకులు బండారి కనకయ్య, అయ్యప్ప స్వాములు వేణు గోపాల్ గౌడ్, రాము స్వామి , భరత్ స్వామి, రమా కాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## నేత్ర దానంతో ఇద్దరికీ చూపు


**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:**




కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేశవ నగర్కు చెందిన ఓరగంటి రాజమ్మ అనే వృద్ధురాలు శనివారం మృతి చెందింది. ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షులు, మనవడు జంగపిల్లి సతీష్ ప్రత్యేక చొరువతా వారి అమ్మమ్మ రాజమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్, సదాశయ పౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ పౌండేషన్ మండల అధ్యక్షులు బొజ్జ నర్సింహాచారి, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు జంగవెల్లి అజయ్, జంగవెల్లి చిన్న శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన

### వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సీతారాములు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**
హైదరాబాదులో జరిగిన కొమ్మిశెట్టి శ్రీధర్ పుష్పవతి దంపతుల కుమారుడు డాక్టర్ శ్రీనాథ్ డాక్టర్ లావణ్యల ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు

### తూతకలింగన్నపేట గ్రామంలో

## విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం...



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**
వైరా గ్రేటర్ విజన్ లయన్స్ క్లబ్ లయన్స్ కంటి హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఏన్కూర్ మండలం తూతకలింగన్నపేట గ్రామం నందు 100 మంది కి డాక్టర్ జి రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. శిబిరాన్ని విజయవంతం చేసిన స్థానికులను అభినందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యాంబాబు లకు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావాలి ..

**బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు , ప్రముఖ వైద్యులు చీకటి భారవి**
**క్రమం తప్పకుండా 114 నెల బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం ..**



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)**
వైరా:- వైద్య రంగంలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావాలి అని బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు.బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం జరిగే వైద్య శిబిరం క్రమం తప్పకుండా 114 నెల విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు, భారవి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు మరింత విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు, కార్పొరేట్ వైద్యం సేవ కంటే, లాభం కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది అని భవిష్యత్తులో మధ్య తరగతి,ధనిక వర్గాల ప్రజలు కూడా కార్పొరేట్ వైద్యం పోందడం భారం అవుతుందని అన్నారు, వైద్య రంగంలో ప్రభుత్వం నిధులు కేటాయింపులు పెంచి, ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలు మర్రి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. 114నెలల క్రితం ప్రారంభమైన బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్లు బృందం క్రమం తప్పకుండా హాజరు కావడం వల్ల విజయవంతం గా ముందుకు సాగుతోంది అని సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, భారవి అన్నారు. వేలాది మంది కి వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజినీ,గుడిమెట్ల మోహన్ రావు, యనమద్ది రామకృష్ణ,శ్రీనివాస రెడ్డి,కంభంపాటి సత్యనారాయణ, మల్లెంపాటి ప్రసాద్, పూనాటి సూరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నేడు జూలపల్లిలో ఉచిత వైద్య శిభిరం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:**
కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని యాదవ కమ్యూనిటి ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో సోమవారం మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ వైద్య శిభిరంలో బీపీ, జీఆర్బీఎస్, ఈసీజీ తదితర పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనరల్ ఫిజీషియేన్ డా, ఆర్. నాగరాజు, ఆర్థోపిడిషియన్ డా, సీ. వేణుగోపాల ఆధ్వర్యంలో రోగులను పరీక్షించనున్నట్లు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్టేట్ లెవెల్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ జోన్ టోర్నమెంట్ కి సైనిక్ స్కూల్ విద్యార్థులు





చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 15 (అక్షరం న్యూస్ )

డిసెంబర్ లో 16వ తేదీ వరకు నెల్లికుదురు, మహబూబా బాద్ లో జరిగే స్టేట్ లెవెల్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ జోన్ కమ్ సెలక్షన్ టోర్నమెంట్ ఎస్జీఎఫ్ అండర్ -19 నెట్ బాల్ క్రీడలకు చొప్పదండి మండల ములోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి మాస్టర్ పీ.జెశ్వంత్, రెండో సంసత్సరం విద్యార్థి మాస్టర్ యూ.వరుణ్ చంద్ ఎంపికయ్యారు . వీరిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు, పీడీ ఇనాక్ బాలసుందర్రావు , పీఈటీ విక్రమ్,సిబ్బంది అభినందించారు.

## నేషనల్ డిఫెన్స్ అకాడమీ కి ఎంపిక అయిన సైనిక్ స్కూల్ విద్యార్థి

**ఎన్డీఏ కి ఎంపిక అయిన రామడుగు సిద్దార్థ**



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 15 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ రుక్మాపూర్ విద్యార్థి కాడేట్ రామడుగు సిద్దార్థ నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ )లో ఎయిర్ ఫోర్స్ వింగ్ కు ఎంపికైనాడు. ఈ కాడేట్ ను గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలగు వర్షిణి, సంయుక్త కార్యదర్శి సక్రు నాయక్, జోనల్ ఆఫీసర్ భీమయ్య అభినందించారు. కాడేట్ ఎన్డీఏ కు ఎన్నకైనందుకు, సెలక్షన్ కు కృషి చేసిన పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జీ . కాళహస్తి, సిబ్బందిని కూడా అభినందించారు.

## కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు - పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**- స్వచ్ఛందంగా బీఆర్ ఎస్‌లో చేరికలు ప్రారంభం**






రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 15 / అక్షరం న్యూస్ : రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనతో విసిగిపోయారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ ప్లాజా బాంక్వెట్ హాల్లో బొడ్డు శ్రీధర్ ఆధ్వర్యంలో పి.కార్తీక్‌రెడ్డి సమక్షంలో సుమారు 300 మంది బీఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని ఆయన పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని రంగాల వారు కాంగ్రెస్ పాలనను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణితో అభివృద్ధి గాడి తప్పిందన్నారు. ప్రజలు తిరిగి బీఆర్ ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఇదే తరహాలో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తే ప్రజలు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కనుమూరు రాధిక, రావుల రాజశేఖర్ రెడ్డి, అమృత్ కుమార్, జగదీష్, నారాయణ రాజు, శ్రీకాంత్ బిక్కుమండ్ల, ప్రణిత వెల్లంకి, రాజు, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ









రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 15 / అక్షరం న్యూస్ : అయ్యప్ప స్వామి మహా పూడి పూజలో అందరం భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని జల్లి వెంకటేష్ గురుస్వామి అన్నారు. శనివారం వేదాంతం రాజసింహ గురుస్వామి కారవాలేంచే జల్లి వెంకటేష్, మహేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో స్వామి 14 వ పడి పూజను అంగరంగ వైభవంగా మహా పడిపూజను నిర్వహించారు. దీంతో నార్సింగి గ్రామం అంతా అయ్యప్ప నామస్మరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా జల్లి వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి మహాపడి పూజలో భక్తులందరూ భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని వెల్లడించారు. స్వామి ఆశీస్సులతో అయ్యప్ప భక్తులందరూ శబరిమలై యాత్రను పూర్తిగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాత్యం అశోక్ యాదవ్, కౌన్సిలర్లు ఉషారాణి , ప్రవళిక కిరణ్, దుర్గేష్ యాదవ్, కైరం కొండ వినోద్, రాము, సాయిరామ్, రాజీవ్, అధిక సంఖ్యలో స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.





## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**రూ.20 లక్షలతో రోడ్డు, డివైడర్ ఏర్పాటు చేయించిన బీఆర్ ఎస్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 15 / అక్షరం న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైతే సొంత నిధులను వినియోగిస్తామని ది సిటిజెన్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ, బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ నుంచి వైఎస్సార్ కాలనీలను కలిపే 60 ఫీట్ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా గుంతలు, మురికి నీరు నిలిచి జనావాసాల మధ్య ఇబ్బందికరంగా మారింది. దీంతో ప్రజలు ప్రయాణాలు సాగించాలంటే భయాందోళనకు గురవుతుండటంతో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి చలించి రూ. 20 లక్షల సొంత నిధులతో రోడ్డును వేయించి డివైడర్ లను నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పని చేస్తానన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చొరవ చూపుతానని వివరించారు. ఈ రోడ్డు పూర్తిగా పాడైపోయి ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రయాణాలు సాగించే క్రమంలో ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలను సైతం కోల్పోయిన ఘటనలు ఉన్నాయంటూ ఆయన అన్నారు. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర కాలనీ, వైఎస్సార్ కాలనీ వాసులు బొమ్ము ఉపేంద్రనాధ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా జ్ఞాన సరస్వతి శోభాయాత్ర

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 15 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజున మొదటి రోజు నిర్వహించిన శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయంలో రథంపై జ్ఞాన సరస్వతి లక్ష్మీదేవి లలితా దేవి అమ్మవార్లను అలంకరించి శోభయాత్రను నిర్వహించారు. చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ ఈ శోభాయాత్రను ప్రారంభించారు.ఈ శోభాయాత్ర ఆలయం నుండి వివేకానంద చౌరస్తా ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత హనుమాన్ దేవాలయం నుండి పురవీధుల గుండా కొనసాగుతూ ఆలయాన్ని చేరుకుంది జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దాండియా నృత్యాలతో ఆటపాటలతో శోభయాత్రను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రమానందరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, కోశాధికారి కొనమల దేవానంద్,%ూశ్రీష్టుఎఎబశ్రీఅశ్రీశ్రీఖుష్ట్ర% తమ్మిడి కనకరాజు,నాగోతు వినోద్ కుమార్, కడారి రవికుమార్, ఒడ్నాల,స్వప్న నాగరాజు,గంగయ్య,కుర్మాచలం రత్నాకర్,తదితరులు పాల్గొన్నారు



# లికర్ణాటక రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఫోరం మొదటి వార్షికోత్సవం



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్. కర్ణాటక రాష్ట్రం బెంగళూర్ పట్టణంలో లో గల గాంధీ భవన్ నందు నిర్వహించిన సమాచార హక్కు చట్టం ఫోరం రాష్ట్ర సదస్సుల్లో పాల్గొన్న జహీరాబాద్ వాసి తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ..కర్ణాటక రాష్ట్రం బెంగళూర్ పట్టణంలో కర్ణాటక రాష్ట్ర సమాచార హక్కు ఫోరం వారి ప్రథమ వార్షికోత్సవ సమావేశానికి కర్ణాటక రాష్ట్ర సమాచార హక్కు ఫోరం వారి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ సంస్థ ద్వారా పాల్గొనడం జరిగింది.అనంతరం అక్కడి సమావేశంలో కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు హేమంత్ నాగరాజు మరియు సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి మరియు కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త న్యాయముర్తి సంతోష్ హెగ్డే గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , ట్రెజరరీ ఖాజా మెయినోద్దీన్,నల్లగొండ జిల్లా అధ్యక్షులు మహేష్ ,సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# భూ లక్ష్మీ మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్ఘనంగా భూ లక్ష్మీ మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మరియు నూతన దేవాలయ మందిర కార్యక్రమం. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో గల భూలక్ష్మి మాత అమ్మగారి దేవాలయం కొన్ని సంవత్సరాల కిందట శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడం జరిగింది. అట్టి గ్రామ దేవత దేవాలయాన్ని గ్రామ పెద్దలు మరియు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రుద్రప్ప పాటిల్ గారి సహకారంతో నూతన దేవాలయాన్ని నిర్మించి అలాగే నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తకంగా వేద మంత్రముల మధ్య నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే దేవాలయానికి నూతన శిఖర పూజను నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మరియు హెూమ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పాటిల్ మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## బిగ్ బాస్ సీజన్ 8' విన్నర్ నిఖిల్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 షో 105 రోజుల జర్నీకి ముగింపు పడింది. ఆదివారం జరిగిన గ్రాండ్ ఫినాలే ఈవెంట్‌లో నిఖిల్ విన్నర్‌గా నిలవగా, గౌతమ్ రన్నర్‌గా వెనుదిరిగాడు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదగా విన్నర్ అయిన నిఖిల్ బిగ్ బాస్ సీజన్ 8 ట్రోఫీని అందుకున్నారు.బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 విన్నర్‌గా నిఖిల్ నిలిచాడు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ గ్రాండ్ ఫినాలేలో నిఖిల్ విన్నర్‌గా నిలవగా, రన్నర్‌గా గౌతమ్ రెండో స్థానం సొంతం చేసుకున్నాడు. నాగార్జున విన్నర్‌ని అనౌన్స్ చేశారు. విన్నర్ అయిన నిఖిల్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా బిగ్ బాస్ సీజన్ 8 ట్రోఫీని అందుకున్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు

**ముగిసిన దత్త, చండీ యజ్ఞం**

**స్వామివారికి డోలారోహణం**

**దత్త నామస్మరణతో దత్త గిరి**

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్

జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసులుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం ఆదివారం శ్రీ దత్త జయంతి సందర్భంగా ఆధ్యాత్మికతను సంతరించుకుంది.

పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహత్ సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో గత మూడు రోజులు నుంచి కొనసాగుతున్న శ్రీ దత్త యజ్ఞం చండీ గాయత్రి యజ్ఞం వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా మంగళహారతితో పూర్ణాహుతి ముగిసింది. ఉదయం దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారికి దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేకంగా వేదికపై డోలారోహణం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర కర్ణాటక నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాటు చేశారు.



**పూజలకు హాజరైన మాజీ ఎంపీ**

దత్త గిరి మహారాజ్ ఆశ్రమంలో జరుగుతున్న దత్త జయంతి వేడుకలకు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఇంటింటికి సిపిఎం మెగా క్యాంపియన్.. ప్రారంభించిన చుక్క రాములు

- సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి
- పేదలు, కార్మికుల హక్కుల కోసం నిత్యం పోరాడేది సిపిఎం ఎర్రజెండనేలి
- దేశంలో అన్ని పార్టీలు అవినీతిలో కూరుకుపోయిన అవినీతి మచ్చ లేకుండా ప్రజా పోరాటాల్లో ముందున్నది ఏకైక పార్టీ సిపిఎం
- సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్...




సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 14 / అక్షరం న్యూస్

సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగుతున్న సిపిఐ(ఎం) రాష్ట్ర 4వ మసభలను జయప్రదం చేయాలని, పేదలు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది సిపిఎం ఎర్రజెండనేనని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ అన్నారు. సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఈరోజు పట్టణములో ఎన్ జి ఓ ' ఎస్ కాలనీలో లో సిపిఎం ఇంటింటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ దేశంలో అన్ని పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని సిపిఎం మాత్రం ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మహాసభల విజయవంతం కోసం ప్రతి గ్రామం, వార్డు పట్టణాలలో కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటి విరాళాలు సేకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. జనవరి 25న భారీ బహిరంగ సభ సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సిపిఎం ప్రజా, కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాల నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. సిపిఐ(ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి మహాసభల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా మహాసభలకు ఆర్థికంగా , హార్దికంగా సహకరిస్తున్నారని తెలిపారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుటామన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దీన్, తిరుపతి, రాజేష్, బక్కన్న, తదితరులున్నారు.

# వుమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో జాక్‌పాట్ కొట్టిన సిమ్రాన్..!

**16 ఏళ్ల తమిళనాడు వికెట్ కీపర్‌పై కాసుల వర్షం..**

వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (%బ్ల్యూ%) 2025 సీజన్ కోసం బెంగళూరు వేదికగా ఆదివారం మినీ వేలం నిర్వహించారు. ఐదు జట్లు ఈ వేలంలో పాల్గొని 19 మందిని కొనుగోలు చేశాయి. ఇందు కోసం ఫ్రాంచైజీలు రూ.9.05కోట్లను వెచ్చించాయి. నలుగురు క్రికెటర్లపై ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించాయి. ఈ వేలంలో భారత అన్‌క్యాప్డ్ బ్యాట్‌వుమెన్ సిమ్రాన్ షేక్ జాక్‌పాట్ కొట్టింది. వేలంలో సిమ్రాన్ బేస్‌పై గుజరాత్ జట్టు కోట్లు కుమ్మరించింది. రూ.1.90కోట్లకు గుజరాత్ జెయింట్స్ జట్టు కొనుగోలు చేసింది. రూ.10 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన సిమ్రాన్ బేస్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్ పోటీపడ్డాయి. ఇక భారత్‌కు చెందిన 16 సంవత్సరాల జీ కమిలిని సైతం రికార్డు ధర ధక్కింది. రూ.10లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన కమలినికి రూ.1.60కోట్లకు ముంబయి ఇండియన్స్ దక్కించుకుంది. కమలిని తమిళనాడు జట్టు కీపర్.



యువ క్రీడాకారిణి కోసం ఢిల్లీ సైతం వేలంలో పోటీపడగా.. ధర భారీగా పెరిగింది. అక్టోబర్‌లో జరిగిన అండర్-19 మహిళల టీ20 ట్రోఫీలో కమలిని అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నది. ఎనిమిది మ్యాచుల్లో 311 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. అదే సమయంలోనూ పార్ట్ టైమ్ స్పిన్నర్‌గాను సత్తాచాటగా.. వేలంలో ధర భారీగా పలికింది. ఇక వెస్టిండిస్ ఆల్‌రౌండ్ డియాంద్రా డాటిన్‌ను రూ. 1.75 కోట్లకు గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. రూ.50లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ఆల్‌రౌండర్ కోసం గుజరాత్, యూపీ పోటీపడగా.. చివరకు గుజరాత్ భారీ ధరకు తీసుకున్నది. అలాగే, భారత స్టార్ స్పిన్నర్ పూనమ్ యాదవ్ అమ్ముడవలేదు. రూ.30 లక్షల బేస్‌ప్రైజ్‌తో వేలంలో ఎంట్రీ ఇవ్వగా.. ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అలాగే, ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్, టీమిండియా క్రీడాకారిణి, స్నేహ రాణాను సైతం ఫ్రాంచైజీలు తీసుకునేందుకు ఇష్టపడలేదు.

**వేలంలో అమ్ముడయిన మహిళా క్రికెటర్లు..**

సిమ్రాన్ షేక్ : రూ.1.90కోట్లు, గుజరాత్ జెయింట్స్

డియాంద్రా డాటిన్ : రూ.1.70కోట్లు, గుజరాత్ జీ కమలిని : రూ.1.60 కోట్లు, ముంబయి ఇండియన్స్ ప్రేమ రావత్ : రూ.1.20కోట్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎన్ చరణి : రూ.55 లక్షలు, ఢిల్లీ క్యాపిటల్స్ అలన్నా కింగ్, రూ.30లక్షలు, యూపీ వారియర్స్ నదీన్ డీ క్లర్క్ : రూ.30 లక్షలు, ముంబయి ఇండియన్స్

డేనియల్ గిబ్సన్ : రూ.30లక్షలు, గుజరాత్ జెయింట్స్ అక్షితా మహేశ్వరి : రూ..20లక్షలు, ముంబయి ఇండియన్స్ నందిని కశ్యప్ : రూ.10 లక్షలు, ఢిల్లీ క్యాపిటల్స్ .

## పాపం.. సూట్ కేస్ లేకుండానే నబీల్ అవుట్




పాపం సూట్ కేస్ ఆఫర్ వచ్చినా.. గెలుస్తాననే నమ్మకంతో ఆఫర్‌ని వదులుకున్న నబీల్ టాప్ 3 కంటెస్టెంట్‌గా బిగ్ బాస్ హౌస్ నుండి వెనుదిరిగారు.ప్రేరణ ఎలిమినేట్ అయిన అనంతరం హౌస్‌లో ఉన్న ముగ్గురు కంటెస్టెంట్స్‌కు నాగార్జున సూట్ కేస్ ఆఫర్ చేయగా.. ముగ్గురు తమకు వద్దని చెప్పారు. అనంతరం 'విడుదలై 2' చిత్ర ప్రమోషన్ నిమిత్తం బిగ్ బాస్ స్టేజ్ మీదకు వచ్చిన విజయ్ సేతుపతిని నాగార్జున హౌస్‌లోకి పంపించగా.. ఆయన టాప్ 3 స్థానంలో నబీల్ ఎలిమినేట్ అయినట్లుగా ప్రకటించి, హౌస్ నుండి బయటకు తీసుకువచ్చారు. స్టేజ్‌పైకి వచ్చిన విజయ్ సేతుపతి బెజవాడు బేబక్కకు ఓ సలహా కూడా ఇచ్చారు. గుడ్ ఫుడ్ హ్యాపీనెస్ ఇస్తుందని చెప్పినందుకు.. ఎంత సేపు తింటారో, అంత సేపు వర్కవుట్ చేయాలని విజయ్ సేతుపతి ఆమెకు సలహా ఇచ్చారు.

ప్రైజ్ మనీ ఎంతో చెప్పిన నాగ్..

అనంతరం సూట్ కేస్ తీసుకోలేదని ఏమైనా ఫీలయ్యావా? అని నబీల్‌ని నాగార్జున అడగగా.. తాను డబ్బుల కోసం 'బిగ్ బాస్ 8'కి రాలేదని నబీల్ చెప్పాడు. ఈ షో ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మనసులు గెలుచుకున్నందుకు సంతోషంగా ఉందని నబీల్ చెప్పాడు.

## మంచు ఫ్యామిలీ వివాదం మళ్లీ మొదటికి.. పోలీస్ స్టేషన్‌కు మంచు మనోజ్




మంచు ఫ్యామిలీ వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. డిసెంబర్ 14 రాత్రి మంచు విష్ణు, మనోజ్‌ల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అందుకు కారణం మంచు విష్ణునే అని ఆధారాలతో సహా విష్ణుపై ఫిర్యాదు చేసేందుకు మంచు మనోజ్ పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళుతుండటంతో.. మరోసారి మంచు ఫ్యామిలీ వార్తలలో హైలెట్ అవుతోంది. ఇంతకీ విషయం ఏమిటంటే..

మంచు ఫ్యామిలీ వివాదం మళ్లీ మొదటికి చేరుకుంది. రెండు రోజుల క్రితం మంచు ఫ్యామిలీలో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో తెలిసిందే. పోలీసులు రంగ ప్రవేశం చేసి మంచు హీరోలైన మోహన్ బాబు, విష్ణు, మనోజ్‌లకు నోటీసులు ఇచ్చి, విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. మళ్లీ పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల హెచ్చరికతో రెండు రోజుల పాటు సద్దుమణిగిన మంచు వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. తాజాగా మంచు మనోజ్ పహాడీషరీఫ్ పీఎస్ ఎదురు ధర్నాకు దిగుతున్నారు. అందుకు కారణం మంచు విష్ణు అని మనోజ్ చెబుతున్నారు. మంచు మనోజ్ ఏం చెప్పారంటే..

మంచు విష్ణు మరియు అతని అనుచరులపై ఫిర్యాదు చేయబోతున్నాను. నా కుటుంబాన్ని హత్య చేసేందుకు కుట్ర పన్నారు. జనరేటర్‌లో చక్కెర కలిపిన డీజిల్ పోశారు. దాంతో మా ఇంటికి వచ్చే విద్యుత్‌లో భయంకరమైన అంతరాయం నెలకొంది. ఇంట్లో అనారోగ్యంతో ఉన్న మా అమ్మ, తొమ్మిది నెలల పాప, బంధువులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. నేను, నాభార్య ఇంట్లో లేని సమయంలో ఇలా చేశారు. విష్ణుతో పాటు ఆయన అనుచరులు కలిసి కుట్ర పన్నారు. మా అమ్మ బర్త్‌డే అడ్డం పెట్టుకొని ఇంట్లోకి వచ్చారు. దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అసలు విషయం ఏమిటంటే.. మంచు మనోజ్ వాళ్ల అమ్మ పుట్టినరోజు సందర్భంగా.. రాత్రి తన స్నేహితులతో కలిసి జల్‌పల్లి నివాసంలో పార్టీ ఏర్పాటు చేశారు. పార్టీకి విద్యుత్ సరఫరా కోసం బయట నుండి జనరేటర్లను తెప్పించగా.. ఈ పార్టీ ఏర్పాటుతో మంచు విష్ణు అసహనానికి గురైయ్యారని, అందుకే జనరేటర్‌లోకి తన మనుషులతో పంచదార కలిసి డీజిల్ పోయించారట విష్ణు. ఈ విషయాన్ని మంచు మనోజ్ గమనించడంతో.. అన్నదమ్ముల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. అందుకే ఆధారాలతో సహా పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మంచు మనోజ్‌పై ఫిర్యాదు చేసేందుకు మనోజ్ సిద్ధమయ్యారు. ఇప్పటికే శాంతి భద్రతలకు విగాథం కలిగించవద్దంటూ ఇద్దరితో సీపీ బాండ్ రాయించుకున్న విషయం తెలిసిందే. మంచు మనోజ్ పోలీసు స్టేషన్‌కు వెళుతుండటంతో మరోసారి చర్చనీయాంశంగా మంచు ఫ్యామిలీ వివాదం మారింది.

# చిత్రోదయం

# క్రైస్తవ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకున్న కీర్తి సురేశ్..

ఆంటోనీతో లిప్‌లాక్..!

ప్రముఖ నటి కీర్తి సురేశ్ ఇటీవల తన బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరోసారి క్రైస్తవ సంప్రదాయంలోనూ కీర్తి సురేశ్, ఆంటోనీ తట్టిల్ మరోసారి పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కీర్తి, ఆంటోనీ తెల్లని వస్త్రాల్లో మెరిసిపోయారు. ఇరుకుటుంబాలు, బంధుమిత్రుల మధ్య క్రైస్తవ సంప్రదాయంలో ఘనంగా పెళ్లి జరిగింది. గోవాలోని ఓ ప్రముఖ రిసార్ట్ లో వీరి వివాహం వేడుకగా జరిగింది. ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు, అత్యంత సన్నిహితులు ఈ వివాహానికి హాజరయ్యారు. పెళ్లికి సంబంధించిన ఫొటోలను కీర్తి సురేశ్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొత్త జంటకు సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 12న గోవాలో వీరిద్దరి పెళ్లి హిందు సంప్రదాయం ప్రకారం ఘనంగా జరిగిన విషయం విధితమే. దీపావళి పండుగ సమయంలో కీర్తి సురేశ్ తన లవ్ గురించి బయటపెట్టింది. దాదాపు 15 సంవత్సరాలుగా ఇద్దరి స్నేహితులు కాగా.. ఆ తర్వాత ప్రేమగా మారింది. స్నేహబంధం జీవితాంతం కొనసాగుతుందని పేర్కొంది. ఆంటోనీది వ్యాపార కుటుంబం కాగా.. తమిళనాడులోని చెన్నై, కేరళలోని కొచ్చిలో వ్యాపారాలున్నాయి. స్కూల్ డేస్ నుంచి కీర్తి సురేశ్, ఆంటోనీ స్నేహితులు, కాలేజీ రోజుల్లో స్నేహం కాస్త ప్రేమగా మారింది. ప్రేమగా పెళ్లి పీటల వరకు తీసుకెళ్లారు.



# క్రీడోదయం

# రోహిత్ శర్మ కెప్టెన్సీపై అభిమానుల గుస్సా..!

**సోషల్ మీడియాలో దారుణంగా ట్రోలింగ్..!**




భారత కెప్టెన్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై మరోసారి చర్చ సాగుతున్నది. పేలవమైన కెప్టెన్సీపై సోషల్ మీడియా వేదికగా మరోసారి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో రోహిత్ కెప్టెన్సీపై విమర్శలు గుప్పిస్తున్నారు. మూడో టెస్ట్ రెండురోజు తొలి సెషన్‌లోనే టీమిండియా శుభారంభం చేసింది. తొలి సెషన్‌లోనే మూడు వికెట్లు కోల్పోయింది ఆస్ట్రేలియా. అయితే, ఆ తర్వాత ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈ క్రమంలోనే ఇద్దరు సెంచరీలు సాధించారు. ఆస్ట్రేలియా స్కోరు 317 వద్ద నాలుగో దెబ్బకు తగిలింది. స్టీవ్ స్మిత్ పెవిలియన్‌కు చేరాడు. 75 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియాను స్మిత్–హెడ్ జోడీ 317 పరుగుల వరకు తీసుకెళ్లారు. నాలుగో వికెట్‌కు 242 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశారు.

భారత్‌తో టెస్టులో ఆస్ట్రేలియాకు ఇది నాలుగో అత్యుత్తమ భాగస్వామ్యం కావడం విశేషం. స్మిత్, హెడ్ ఇద్దరూ కలిసి టీమిండియా బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ స్మిత్ ఇచ్చిన ఓ క్యాచ్‌ను సైతం మిస్ చేశాడు. నాలుగో వికెట్‌కు ఈ జోడీ భాగస్వామ్యం నెలకొల్పిన నేపథ్యంలో టీమిండియా అభిమానులు హిట్ మ్యాన్ కెప్టెన్సీపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రోహిత్ నిర్ణయాన్ని సైతం అభిమానులు విమర్శించారు. అదే సమయంలో మ్యాచ్‌లో రోహిత్ అనుసరించిన వ్యూహాలపై సైతం విమర్శలు గుర్పించారు. స్మిత్, ట్రావిస్ హెడ్ బ్యాటింగ్ సమయంలోనూ సరిగ్గా ఫీల్డింగ్ సెట్ చేకపోవడంతో పరిస్థితిని ఇద్దరూ బ్యాటర్లు తమకు అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. అభిమానులతో పాటు మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి సైతం రోహిత్ కెప్టెన్సీపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హెడ్ బ్యాటింగ్ సమయంలో అల్ట్రా డిఫెన్సివ్ ఫీల్డ్‌ని సెట్ చేశాడని.. అది పేలవంగా ఉందంటూ విమర్శించారు.

ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సైతం రవిశాస్త్రితో ఏకీభవించాడు. ట్రావిస్ హెడ్‌పై దూకుడుగా వైఖరిని అవలంభించాల్సి ఉందని చెప్పాడు. మరో వైపు మాజీ ఆటగాళు సునీల్ గవాస్కర్, సంజయ్ బంగార్ సైతం రోహిత్ వ్యూహాలపై విమర్శలు గుప్పించారు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతూ జట్టును భారీ స్కోరు దిశగా నడిపించిన ఈ మ్యాచ్‌లో రోహిత్ ప్లాన్ ఇప్పటి వరకు ఫలించలేదన్నారు. ట్రావిస్ హెడ్ వరుసగా టీమిండియాపై రెండో సెంచరీ సాధించగా.. స్మిత్ సైతం 17 నెలల తర్వాత టెస్టుల్లో తొలి సెంచరీను నమోదు చేశాడు. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. టీమిండియా తరఫున టీమిండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లు పడగొట్టగా.. నితీశ్‌రెడ్డి, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609